APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 22 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 310 | పేజీలు : 12 | వెల : 5/-



వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

2లో

# కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?




- నీళ్లు కిందికి పోతున్నా పట్టింపు లేదా..
- దేవాదుల విషయంలోనూ అదే ద్రోహం
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్..
- మీడియా సమావేశంలో మండిపడ్డ హరీశ్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

కాళేశ్వరం దగ్గర చిల్లర రాజకీయం చేయడంపై సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. మరి దేవాదుల దగ్గర నీకు ఏం అడ్డమొచ్చిందని ప్రశ్నించారు. దేవాదుల విషయంలో నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్ పార్టీది ద్రోహమే అని మండిపడ్డారు. 2011లో మూడేళ్లు దేవాదులను మూలకు పడేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. ఎల్‌నినో పేరు చెప్పి ఎగనామం పెడితే బీఆర్ఎస్ ఊరుకోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి బొట్టును ఒడిసి పట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. మాట్లాడితే తిట్లు, ఒట్లు తప్ప ఏమీ లేదని మండిపడ్డారు. మొన్న రాములోరి మీద కూడా ఒట్టు పెట్టిండు అని తెలిపారు. ఒట్ల మీద ఉన్న శ్రద్ధ.. నీటి బొట్ల మీద పెట్టాలని హితవుపలికారు. లేదంటే చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. నీళ్లు రాకున్నా.. కరెంటు లేకున్నా రేవంత్ రెడ్డిదే బాధ్యత అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. జూన్ 1 నుంచి నేటి వరకు సమ్మక్క బ్యారేజీ నుంచి 105 టీఎంసీల నీరు కిందకు పోయిందని తెలిపారు. నీళ్లన్నీ ఆంధ్రాకు తరలిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 1.9 టీఎంసీలు మాత్రమే ఎత్తిందని చెప్పారు. నాలుగు రోజులకు ఒక టీఎంసీ ఎత్తవచ్చని..50 రోజులకు 12 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉందని తెలిపారు. కానీ కనీసం రెండు టీఎంసీలు కూడా ఎత్తలేదని విమర్శించారు. ఇది నేరపూరిత నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. నీ ప్రభుత్వానికి ఏం శిక్ష వేయాలో నువ్వే చెప్పు అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇన్ని నీళ్లు ఉంటే ఎత్తవా అని మండిపడ్డారు. ఇదేనా రైతులపై నీకు ఉన్న చిత్తశుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న దేవాదులను నిర్వహించే సత్తా మీకు లేదా అని అడిగారు. మీ వైఫల్యం వల్ల వరంగల్ జిల్లా వ్యవసాయ సంక్షోభంలో మునిగిపోయిందని అన్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాలు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే అని ఆరోపించారు. 22 రిజర్వాయర్ల కెపాసిటీ 12 టీఎంసీలు అని.. ప్రతిరోజు పావు టీఎంసీ ఎత్తవచ్చని తెలిపారు. అంటే ఇప్పటికి 12 టీఎంసీలు ఎత్తిపోయవచ్చని పేర్కొన్నారు. మరెందుకు 22 రిజర్వాయర్లు నింపలేదని ప్రశ్నించారు. దేవాదుల నుంచి 105 టీఎంసీలు కిందకు తరలిపోయాయని తెలిపారు. ఈ రోజు కూడా దేవాదులలో 78 మీటర్ల ఎత్తులో నది ప్రవహిస్తున్నదని పేర్కొన్నారు. 73 మీటర్లు ఉంటే చాలు మోటార్లు నడుస్తాయని.. 78 మీటర్లు ఉన్నప్పటికీ మోటార్లు నడిపించడం లేదని చెప్పారు. ఎందుకు నీళ్లు ఎత్తిపోయడం లేదని, ఏమిటీ నిర్లక్ష్యమని ప్రశ్నించారు. అతి తక్కువ వర్షపాతం పడిన జిల్లా వరంగల్ జిల్లా అని హరీశ్‌రావు తెలిపారు. రెయిన్‌ఫాల్ తక్కువ ఉంటే సమ్మక్క బ్యారేజీ

మిగతా 2వ పేజీలో...



## నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా



- వారికి కనీసం రూపాయి కూడా పరిహారంగా ఇవ్వరా
- కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీసిన బిఆర్ఎస్ నేత కెటిఆర్
- పార్టీ తరపున ఒక్కో ఫ్యామిలీకి 5 లక్షల సాయం అందచేత

**ఆదిలాబాద్, నీలగిరివార్త :**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెచ్చిన ధాన్యం 30 రోజులు, 60 రోజులైనా కొనేటోడు దిక్కు లేడు.. సంచులు ఇచ్చేటోడు దిక్కులేడు. ఈ దిక్కు దివానం లేని ప్రభుత్వంలో అన్నదాతకు దిక్కులేని పరిస్థితి వస్తే ఆ పంటను కాపాడుకునే ఆ కొనుగోలు కేంద్రం దగ్గరే కాపు కాసి ఉన్నప్పుడు గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పంట కొనకపోవడం వల్ల గోడ కూలి ప్రాణాలు కోల్పోయిన నలుగురు రైతుల కుటుంబాలకు కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. మే 6న

మిగతా 2వ పేజీలో...



## ప్రధాని ఇంటి ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా

- ఆందోళనకారులపై లాఠీఛార్జ్‌కు నిరసన
- ప్రధాని రాజీనామా చేయాలన్న రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ..

మిగతా 2వ పేజీలో...



## అసోంను ముంచెత్తిన వరదలు

- భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం
- పదిమంది మృతి..
- లక్షలాది మంది నిరాశ్రయులు

అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు.

2లో

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

- ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం
- వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమిష్టి కృషి
- కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి
- హన్మకొండ కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సమీక్ష




**హన్మకొండ, నీలగిరివార్త :**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా,

మిగతా 2వ పేజీలో...

## దేవాదుల పంపులు ఇక 24 గంటలు పనిచేస్తాయి

- 9 పంపింగ్ యూనిట్లు పూర్తి సామర్థ్యంతో ప్రారంభం
- ప్రజలకు నీటి భద్రతే ప్రభుత్వ లక్ష్యం.. రాజకీయాలు కాదు
- కాళేశ్వరం కాంట్రాక్టర్ల నుంచి బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు
- కవిత ఆరోపణలకు హరీశ్‌రావు సమాధానం చెప్పాలి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఈ రాత్రి నుంచే 9 పంపింగ్ యూనిట్లు 24 గంటల పాటు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో తనను కలిసిన మీడియాతో ఆయన చిట్-చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేవాదుల ప్రాజెక్టుపై మంత్రుల బృందం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గోదావరి నుంచి వీలైనంత ఎక్కువ నీటిని ఎత్తిపోసి, దేవాదుల పరిధిలోని 9 జిల్లాలకు చెందిన 22 రిజర్వాయర్లను నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు పంపులను గరిష్ట సామర్థ్యంతో నడపాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ విమర్శలకు ప్రభుత్వం ప్రాధాన్యం

మిగతా 2వ పేజీలో...

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టులో చేదు అనుభవం

- గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన
- రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్‌కు సెక్యూరిటీ సిబ్బంది సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా

మిగతా 2వ పేజీలో...

## డాక్టర్లు, అడ్వకేట్లు, జర్నలిస్టుల జేఏసీలతో ముఖాముఖి

- ఉద్యమకారుల సమగ్ర సంక్షేమానికి పర్మినెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- చట్టబద్ధత ఇవ్వాలని జెఎసిల డిమాండ్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సంప్రదింపులు కొనసాగిస్తోంది. మంగళవారం వైద్యులు, న్యాయవాదులు, విలేఖరులుసమక్షంలో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. సమావేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి పలువురు ప్రముఖ సామాజిక నాయకులు మరియు వివిధ వర్గాల అగ్రశ్రేణి ప్రతినిధులు హాజరయ్యారు, అల్లం నారాయణ (సీనియర్ జర్నలిస్ట్ నాయకులు), ఎమ్. రాజేందర్ రెడ్డి (అడ్వకేట్ జేఏసీ కన్వీనర్), ఎస్. సత్యం రెడ్డి (హైకోర్టు మాజీ ప్రెసిడెంట్), టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. సమావేశానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత స్వయంగా హాజరై కమిటీకి తమ పూర్తి మద్దతును

మిగతా 2వ పేజీలో...

## ఎపిలో అరబ్ ఎమిరేట్స్ ఫుడ్ క్లస్టర్

### సిఎం చంద్రబాబుతో అరబ్ మంత్రి అబ్దుల్లా భేటీ




**అమరావతి, నీలగిరివార్త :**

దావోస్ సదస్సులో ఈ ఏడాది కుదర్చుకున్న మరో కీలక ఒప్పందం సాకారమయ్యే దిశగా ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ముందుకు వచ్చింది. మంగళవారంరాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సమావేశమైంది. ఆంధ్రప్రదేశ్‌లో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో యుఏఈ ప్రతినిధుల బృందం చర్చించింది. ఈ ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆహ్వానానికి స్పందించిన యూఏఈ.. ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహార శుద్ధి రంగంలో

మిగతా 2వ పేజీలో...

APTEL 2009/31957
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



# రాజన్నకు ఇచ్చిన విరాళంలో తిరకాసు

- వృద్ధ దంపతులు రూ.7,01,116ల విరాళం
- అభ్యంతరం వ్యక్తం చేసిన కూతుళ్లు
- వెనక్కి ఇచ్చేయాలని అధికారులకు మొర



**వేములవాడ, నీలగిరివార్త :** వేములవాడ రాజన్న ఆలయానికి అందజేసిన విరాళం విషయంలో గందరగోళం నెలకొంది. ఇచ్చిన విరాళం వెనక్కి ఇవ్వాలని ఓ వృద్ధ దంపతుల కూతుళ్లు ఆలయ అధికారులకు మొర పెట్టుకున్నారు. ఈ మేరకు డబ్బులు వెనక్కి ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఆలయ అధికారులను కలిసి విన్నవించిన వ్యవహారం మంగళవారం చోటుచేసుకుంది. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ చెందిన పసుల లక్ష్మీనారాయణ-జనాభాయ్ వృద్ధ దంపతులకు ఏడుగురు కూతుర్లు ఉన్నారు. అయితే సోమవారం భీమేశ్వర స్వామి దర్శించుకునేందుకు వచ్చిన ఈ దంపతులు స్వామివారి నిత్య అన్నదాన సత్రానికి రూ.7 లక్షల1116లను సోమవారం రాజన్న ఆలయ నిత్యాన్నదాన సత్రానికి విరాళంగా అందజేశారు. అయితే విరాళం అందజేసిన విషయం తెలుసుకున్న కూతుర్లు మంగళవారం కార్యాలయం చేరుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. తల్లి జనాభాయితో కలిసి కూతుర్లు ఆయన మతిస్థిమితం బాగా లేదని ఇంట్లో రూ.లక్ష మాత్రమే విరాళం అందజేస్తామని చెప్పి తీరా ఆలయానికి వచ్చాక రూ.7 లక్షలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి కూడా బాగా లేనందున ఆసుపత్రి ఖర్చులకు కూడా ఇంట్లో నయా పైసా లేదని అధికారులతో వాపోయారు. వృద్ధ దంపతులకోసం కనీసం మానవ కోణంలోనైనా విరాళంగా అందజేసిన డబ్బును తిరిగి ఇస్తే ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య సేవలు అందిస్తామని కోరారు. ఇకముందు కూడా నగదు, బంగారంతో వస్తే దయచేసి మాకు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆయననుండి ఎలాంటి విరాళాలు స్వీకరించవద్దని కూడా అధికారులను కోరారు. అయితే స్వామివారికి సమర్పించిన నగదు వెనక్కి ఇవ్వబడదని దానికి నిబంధనలు ఉంటాయని అధికారులు వారికి వివరించారు. వృద్ధ దంపతుల ఆరోగ్య అవసరాల కోసమైన నగదు ఇవ్వాలని వారు దరఖాస్తు చేసుకున్నారు.

# జిఎహెచ్ఎంసి ఎన్నికల కోసమే ఇళ్ల నాటకం

**టీబీజేపీ చీఫ్ రామచందర్‌రావు విమర్శలు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తున్నాయనే ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడుతోందని బిజెపి దుయ్యబట్టింది. 7వేల ఇళ్లకు 10వేల దరఖాస్తులు వస్తాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.10వేల చొప్పున తీసుకుంటే ప్రభుత్వానికి రూ.వెయ్యికోట్ల రాబడి వస్తుందని, క్యూర్ పేరుతో ప్రజలకు ప్రభుత్వం పెయిన్ తెస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఎద్దేవా చేశారు. నాంపల్లిలో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యూర్‌లో శాస్త్రీయ బద్ధమైన పన్నుల విధానం లేదు. ట్యాక్స్ దోపిడీతో ప్రజలపై భారం పడుతుంది. ఈ చట్టాన్ని రెసిడెన్షియల్ అసోసియేషన్లు వ్యతిరేకిస్తున్నాయి. ఇది సరైన చట్టం కాదు. ఎవరితోనూ చర్చించకుండా దీన్ని అమలు చేస్తున్నారు. ఈాజీవ్ స్వగృహ పేరుతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఇళ్లు అలాగే ఉన్నాయి. వాటికి మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వాలి. క్యూర్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే చట్టాన్ని అమలు చేయాలన్నారు. రూ.వెయ్యి కోట్ల కోసం పేదల నుంచి రూ.10వేలు తీసుకోవడం సరికాదని రామచందర్‌రావు అన్నారు.

# ఉద్యమకారులకు వెంటనే న్యాయం చేయండి

**కేకే కమిటీకి నివేదిక అందించిన కవిత**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలంటూ కవిత రూపొందించిన నివేదికను ఆ కమిటీకి మంగళవారం ఆమె అందజేశారు. అనంతరం ట్యాంక్ బండ సమీపంలోని అమరజ్యోతి వద్ద ఆమె మాట్లాడుతూ.. స్వతంత్ర సైనిక సమ్మాన్, హైదరాబాద్ లిబరేషన్ మూమెంట్ రూల్ పొజిషన్‌ను స్టడీ చేయాలని ఈ సందర్భంగా ఆ కమిటీకి సూచించారు. వాటిలో ఉన్న విధంగా ఉద్యమకారులకు ప్రయోజనం కలిగించాలని స్పష్టం చేశారు. కేకే కమిటీ అంటే కాలయాపన కమిటీ అనే భావన ఉంది.. అది తప్పని నిరూపించాలని ఆ కమిటీ చైర్మన్‌తో ఆమె పేర్కొన్నారు. ఉద్యమకారుల కోసం బీఆర్ఎస్‌లో అంతర్గతంగా పోరాటం చేసి బలైన వ్యక్తిని తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సూచనలు, సలహాల ద్వారా ఉద్యమకారులకు కొంత మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్లేనని టీఆర్ఎస్ చీఫ్ కవిత తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది.



# అసోంను ముంచెత్తిన వరదలు

**పదిమంది మృతి..లక్షలాది మంది నిరాశ్రయులు**

**గౌహతి, నీలగిరివార్త డెస్క్ :** అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలతో నదులకు వరదనీరు పోటెత్తుతోంది. నేమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర, చెనిమారి (ఖోవాంగ్) వద్ద బుర్హిదిహింగ్, నాంగ్లాముఠాఘాట్ వద్ద దిసాంగ్, నుమాలిగఢ్ వద్ద ధన్‌సిరి (దక్షిణ), శివసాగర్ వద్ద దిఖౌ నదులు ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు వరదనీరు జనావాసాల్లోకి వచ్చింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు 19,100 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మరోవైపు, అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు చెరువులు, నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి

**హైదరాబాద్, నీలగిరివార్త :** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు.



# కాళేశ్వరంపై ఇన్ని అబద్ధాలా?

.. మొదటిపేజీ తరువాయి



నుంచి నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఎందుకు నీళ్లను కిందకు జారవిడుస్తున్నారని ప్రశ్నించారు. మేం ప్రెస్‌మీట్ పెట్టగానే.. దేవాదులలో రెండు మోటార్లు స్టార్ట్ చేశారని తెలిపారు. మేం ప్రశ్నిస్తే తప్ప నీళ్లు ఎత్తిపోయారా అని నిలదీశారు. ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్కాన బాధ్యతాయుత పోరాటం చేస్తున్నామని మండిపడ్డారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు స్టార్ట్ చేసి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలు నమ్మి రైతులు నారుమడులు పోసుకున్నారని తెలిపారు. ఇప్పుడేమో నీళ్లు ఎత్తడం లేదని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ మాత్రం నీళ్లు ఇమ్మని చెబుతున్నాడని అన్నారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని మండిపడ్డారు. ప్రపంచమంతా నీళ్లను కాపాడుకుంటే.. మీరు వృథా చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాకాల ప్రాజెక్టు కింద 29వేల ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి అక్కడి రైతులు నాట్లు వేసుకున్నారని, రామప్ప కింద కూడా నాట్లు వేసుకున్నారని పేర్కొన్నారు. రామప్ప కింద 5500 ఎకరాల ఆయకట్టు ఉందని తెలిపారు. నిన్న పాకాల కింద తూములు మూసేశారని పేర్కొన్నారు. నమ్మి నాట్లు వేసుకున్న రైతుల పరిస్థితి ఏంటి అని నిలదీశారు. మంత్రులది ఒక మాట.. కలెక్టర్‌ది ఒక మాట ఉంటుందా అని హరీశ్‌రావు మండిపడ్డారు. రామప్ప కింద తూములు మూసేస్తే రైతుల పరిస్థితి ఏంటని నిలదీశారు. నీళ్లు ఎత్తకుండా కలెక్టర్ ఎందుకు తూములు మూసేయమని చెప్పాడని ప్రశ్నించారు. మంత్రులు చెప్పింది తప్పయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్రాప్ హాలీడే ప్రకటించి, రైతులకు డబ్బులు ఇవ్వాలన్నారు. పంటను కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడతారని హరీశ్‌రావు తెలిపారు. వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోసి నార్లు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. బిందెలు, సీసాలతో పత్తికి బొట్టు బొట్టు నీళ్లు జల్లుకుంటున్నారని చెప్పారు. రైతులకు ఉన్న తపన, సోయి రేవంత్ రెడ్డికి లేదా అని మండిపడ్డారు. నీళ్ల కోసం తెలంగాణ రైతులు ఎంతో తపన పడుతున్నారని తెలిపారు. నీళ్ల ఎత్తిపోతల విషయంలో కూడా వాయిదాలు ఎందుకు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేక నీళ్లు కిందకు విడిచిపెడుతున్నాడని మండిపడ్డారు.

# నలుగురు రైతులు చనిపోయినా బాధ్యత లేదా

.. మొదటిపేజీ తరువాయి



లక్షెట్టిపేట మండలంలో పంటలు కాపాడుకునేందుకు వెళ్లి మృత్యువాత పడిన నలుగురు రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నలుగురు రైతులు చనిపోతే వారికి న్యాయం చేయాలని మా బీఆర్ఎస్ నాయకులు జీవన్ రెడ్డి, దివాకర్‌రావు 8 గంటలు ధర్నా చేసినా.. దున్నపోతు మీద వాన పడ్డట్లు ప్రభుత్వం నుండి స్పందన రాలేదు. చివరికి ఏదో మొక్కుబడిగా ఒప్పుకున్నారు.. చూస్తాం.. చేస్తాం అని ఒప్పుకున్నరు..కానీ ఈ రోజు వరకు దాదాపు 2 నెలలు గడిచిపోయినా స్పందన లేదు. కనీసం మానవత్వం అనే ఆలోచన కూడా లేదు. ఈ నలుగురు జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయిన తర్వాత నాకు దివాకర్‌రావు, జీవన్ రెడ్డి కలిసి ఫోన్ చేశారు. అన్నా పార్టీ తరపున మనమైనా ఏమన్నా చెప్పాలే..ఎందుకంటే రైతులు ఇలా ఇబ్బంది పడుతున్నారు.. వారికి అండగా నిలబడాలన్నారు. ఆ రోజు మేం వరంగ ల్‌లో ఉన్నం.. రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నాం. అదే రోజు ఈ బాధాకరమైన సంఘటన జరిగింది. వెంటనే కేసీఆర్‌ను అడిగినం. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ విషాదానికి పార్టీ తరపున తప్పకుండా మనం అండగా నిలబడదాం.. ఒక్కో రైతుకు రూ.5 లక్షలు వెంటనే ప్రకటించాలని కేసీఆర్ చెప్పారన్నారు. ఇవాళ శోకసంద్రంలో ఉన్న రైతు కుటుంబాలను నేను అడిగిన. ప్రభుత్వం నుంచి ఏమన్నా వచ్చిందా అమ్మా అని అడిగిన. రెండున్నర నెలలు అయిపోయింది.. మంచిర్యాలలో ఉన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యే.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. జరిగింది ఒక విషాదం..ఏ రాజకీయ పరమైన హడావిడి లేదు.. ఏ ఆర్భాటం లేదు..ఏ ఎన్నిక లేదు.. కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. నలుగు రితో మాట్లాడుతుంటే ఒక్కొక్కరిది ఒక్కో బాధ. వాళ్లందరు చెప్పింది ఒక్కటే మాట.. ఇవాళ నలుగురు రైతులు చనిపోతే ఒక్క రైతుకు మాత్రమే రూ.5 లక్షలు వచ్చింది. అది కూడా ఎక్కడిది.. కేసీఆర్ పెట్టిన రైతు బీమా నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. కానీ మిగిలిన ముగ్గురికి రూ.5 లక్షలు కాదు కదా.. రూ.5వేలు కాదు.. 5 పైసలు కూడా ప్రభుత్వం నుంచి సహాయం అందలేదని కేటీఆర్ మండి పడ్డారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చేరకున్న కేటీఆర్ లక్షెట్టిపేట సమీపంలోని అంకతిపల్లి లోని వాసవీ ఫంక్షన్‌హాలుకు చేరుకుని రైతు సదస్సులో పాల్గొన్నారు.

# ప్రధాని ఇంటి ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా

.. మొదటిపేజీ తరువాయి



అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్‌కు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించలేదని అన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఢిల్లీ పోలీసులు విద్యార్థులు, నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. విద్యార్థులపై అణచివేతకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు కాంగ్రెస్ నాయకులు లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పవన్ ఖేరా, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హూడా, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల్ని బీజేపీ ప్రభుత్వం క్రూరంగా హింసించిందని, కానీ బాధ్యత వహించడానికి, పార్లమెంట్‌లో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నేతల ధర్నాతో ఒక్కసారిగా ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని రాహుల్ గాంధీకి నచ్చచెప్పేలా ప్రయత్నిస్తున్నారు. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం

.. మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత,భూగర్భ జలాలు,వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.

# భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

.. మొదటిపేజీ తరువాయి

ఇవ్వదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. దేవాదుల ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం మానేసి, కాళేశ్వరం ప్రాజెక్టులో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మొదట రూపొందించిన షీట్ పైల్ ఫౌండేషన్ డిజైన్‌ను ఎందుకు మార్చి సెకెంట్ పైల్ ఫౌండేషన్ అమలు చేశారో హరీశ్ రావు వివరించాలని మంత్రి ప్రశ్నించారు. ఆ నిర్ణయం వల్లే ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు ఈ పరిస్థితికి చేరుకుందని అన్నారు. అలాగే, కాళేశ్వరం కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు చెల్లించారని ఎమ్మెల్సీ కే. కవిత చేసిన ఆరోపణలపై హరీశ్ రావు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. రైతులను తప్పుదోవ పట్టించడం మానేసి, ఆ ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# హైడ్రా కమిషనర్‌కు చేదు అనుభవం

.. మొదటిపేజీ తరువాయి

వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధిక్కరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవుతున్నాయంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈపరిణామాలే చెప్తున్నాయని పేర్కొంది. ఇక్కడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్‌కు తేల్చిచెప్పింది.

# జేఏసీలతో ముఖాముఖి

.. మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. భారత స్వాతంత్య సంగ్రామ సమయంలో నాటి ఉద్యమకారుల గుర్తింపు కొరకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పలు చారిత్రాత్మక జీవోల ప్రతులను కమిటీ ప్యానల్‌కు సమర్పించారు. జార్ఖండ్ తో పాటు ఇతర కొత్తగా ఏర్పాటైన రాష్టాల్లో అమలు చేసిన ఉద్యమకారుల గుర్తింపు విధానాలను పరిశీలించి, తెలంగాణలో త్వరితగతిన అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తిపై కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు స్పందిస్తూ.. 'నేను జార్ఖండ్ రాష్ట్రానికి 3 సంవత్సరాల పాటు ఇన్ ఛార్జీగా పనిచేశాను. అక్కడ అమలైన విధానాలపై నాకు పూర్తి అవగాహన ఉంది. అంతకంటే మెరుగ్గా, నిబద్ధతతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం. అన్ని రాజకీయా పార్టీల నుండి, ప్రజా సంఘాల నుండి వచ్చే సలహాలు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటాం' అని తెలిపారు. పర్మినెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ పోస్టులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కమిటీ సభ్యులుమాట్లాడుతూ జర్నలిస్టులు, డాక్టర్లు, అడ్వకేట్లు ఉద్యమంలో చురుగ్గా పాల్గొని రాష్ట్రాన్ని సాధించారని, వారి ప్రతి డిమాండ్ సమంజసమైనదని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రికార్డ్ చేసిన ఆధారాల ద్వారా ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూస్తామని, ఈ విజ్ఞప్తులన్నింటినీ క్రోడీకరించి ముఖ్యమంత్రికి నివేదిస్తామని స్పష్టం చేశారు.

# ఏపిలో అరబ్ ఎమిరేట్స్ ఫుడ్ క్లస్టర్

.. మొదటిపేజీ తరువాయి

ఏపీలో వాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఈమేరకు ఏపీ ప్రభుత్వం - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య భాగస్వామ్యం ఏర్పాటైంది. ఈ భాగస్వామ్యంతో మామిడి, అరటి, కోకోతో పాటు వివిధ ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా వాల్యూ చైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో యూఏఈ ప్రతినిధుల బృందంతో పాటు మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి మండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చైనాలో గోల్డ్ మెడల్ సాధించిన ప్రవళికకు ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత

**ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన గుండ్లపల్లి విద్యార్థిని**

**తల్లిదండ్రులు, శిక్షకులకు ఘన సత్కారం**

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

చైనాలోని ఓర్డోస్ నగరంలో ఇటీవల జరిగిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో భారత మహిళల 4x400 మీటర్ల రిలే జట్టులో పాల్గొని స్వర్ణ పతకం (గోల్డ్ మెడల్) సాధించిన నల్గొండ జిల్లా, డిండి మండలం గుండ్లపల్లికి చెందిన నారిమళ్ల ప్రవళికకు స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్వీఆర్పీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన అభినందన సభలో మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రవళిక క్రీడా, విద్య అవసరాల కోసం తమ ఉదారతతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాధారణ మేస్త్రీ కుటుంబానికి చెందిన ప్రవళిక అంతర్జాతీయ వేదికపై భారతదేశంతో పాటు మన తెలంగాణ రాష్ట్ర కీర్తిని చాటడం ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు కొనియాడారు.

పేదరికం అడ్డంకి కాదు ఈ సందర్భంగా తాజా మాజీ ఎంఈఓ, జెడ్పీహెచ్‌ఎస్ చెరుకుపల్లి జీహెచ్ఎం ఇస్లావత్ గోప్య నాయక్, తవక్లాపూర్ ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి, ఎస్జీటీ టీచర్ ముద్దాడ బాలరాజు మాట్లాడుతూ..."విద్యార్థులు ఖచ్చితమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. పేదరికం దేనికీ అడ్డంకి కాదని, ఆ భావనను పూర్తిగా దూరం చేసుకోవాలని" సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా 'సింహం - కుందేలు' కథను ఉదహరిస్తూ, పట్టుదల ఉంటే ఎంతటి మహానగర విద్యార్థులకైనా గ్రామీణ విద్యార్థులు పోటీ ఇవ్వవచ్చని వివరించారు.



కోచ్,తల్లిదండ్రులకు సత్కారం

అంతర్జాతీయ విజేతగా నిలిచిన ప్రవళిక తల్లిదండ్రులు రాంబాబు-విజయ దంపతులను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఈ విజయానికి సహకరించిన కోచ్ పరుశు రాం, పీఈటీ జ్యోతి, ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయురాలు మంగలను కూడా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లింగిరి సత్యనారాయణ, పల్లె వెంకటయ్య, ఎస్టీయూటీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య నాగేశ్వరరావు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతంపేటలో నేడు రీ సర్వే గ్రామసభ

**రీ సర్వేపై అవగాహన కల్పించనున్న అధికారులు**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 21**




తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె. రాములు తెలిపారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం--1923 ప్రకారం రాష్ట్ర గెజిట్ సంచిక నెం.439 (తేదీ: 01-06-2026) మేరకు నల్లగొండ జిల్లాలో తొలి విడత రీ సర్వేకు అంతంపేట గ్రామం ఎంపికైంది. ఈ నేపథ్యంలో రీ సర్వే నిర్వహణ విధానం, భూ హద్దుల నిర్ధారణ, సర్వే సమయంలో రైతులు, భూ యజమానులు పాటించాల్సిన అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు ఈ గ్రామసభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజల సహకారం అవసరమని తహసీల్దార్ పేర్కొన్నారు. గ్రామంలోని రైతులు, భూ యజమానులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# తహసిల్దార్ కార్యాలయం ఇతర ప్రాంతాలలో నిర్మించే ప్రతిఫలం ప్రభుత్వం నిర్మించుకోవాలి

**మద్దిరాల మండలంలోని ఎక్స్ రోడ్ దగ్గర సర్వే నెంబర్లు 377 - 432 - 445 - 446 లా పరిధిలో సుమారు 18 ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నది.**

**మద్దిరాల నీలగిరి వార్త 22**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో మంగళవారం నిర్వహించారు ఈ సమావేశంలో మద్దిరాల గ్రామ సర్పంచ్ రామ్ పాక నాగరాజు మాట్లాడుతూ మండల తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణం ఇతర ప్రాంతాలలో నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం వెంటనే ప్రేమించుకోవాలని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి కలదు అధికారులు ప్రతిపాదించే భూమి మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో హైవే దగ్గర కలదు అక్కడే కార్యాలయం నిర్మిస్తే ప్రజలకు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు మండల ప్రజల అదృష్టమేరకు తాసిల్దార్ కార్యాలయ భవనం మండల కేంద్రంలోని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో రామచంద్రపురం మాజీ సర్పంచ్ వెలుగు వెంకన్న మండల ప్రజలు సంఘని రవీందర్ మద్దిరాల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ మల్యాల నరసయ్య బాష బోయిన సోమయ్య (దీం) ముదిరాజ్ మూడవ వార్డు నెంబర్ మల్యాల రామ్మూర్తి పగిండ్ల చంద్రయ్య రాంపాక మురళి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 21:**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికుల ప్రయోజనాలను విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని, వాటిని తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగాపా ల్గొనిమా ట్లాడారు. రైతులు పండించే పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించడంతో పాటు జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక వర్గాల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శిం చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం, 300 మంది లోపు కార్మికులు ఉన్న పరిశ్రమల్లో లేఆఫ్, లాకౌట్‌లకు ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండా చేయడం వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని అన్నారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఈ నెల 22న మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలి పారు. ప్రజలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, పడస బోయిన యాదగిరి, కర్నాటి వెంకటేశం, నరసింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మునగాల మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జూలై 21**

మునగాల:తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 18న సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను మునగాల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా, రాజకీయ మర్యాదలను దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు సంయమనం పాటించాలని సూచించారు. అనంతరం, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మునగాల పోలీస్ స్టేషన్‌లో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మునగాల--నడిగూడెం రహదారిపై వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

**ఎస్సై మల్లు సంజీవరెడ్డి**

**గ్రామసర్పంచ్ చల్లా గురవయ్య**

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జూలై 21**

మునగాల:మండలపరిధిలోని బరకత్‌గూడెం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పోలీసులు,గ్రామస్థులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మునగాల సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బరకత్‌గూడెం గ్రామం నుంచి నడిగూడెం వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని ఎస్సై సంజీవరెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు బరకత్‌గూడెం గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు సహకారం అందించారు. వనమహోత్సవం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బరాకతి గూడెం గ్రామసర్పంచ్ చల్లా గురవయ్య, పోలీస్ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై మండల అధికారుల మౌనం..!

**జిల్లా అధికారులు జోక్యం చేసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జులై 21**

మునగాల:మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా మొదటి తరగతి విద్యార్థుల నుంచే పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో సుమారు రూ.4 వేల వరకు వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈఅంశంపై పలుమార్లు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలపైనా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు సమయానికి స్పందించి తనిఖీలు నిర్వహించి ఉంటే తల్లిదండ్రులపై ఈ ఆర్థిక భారం పడేదే కాదని వారు అంటున్నారు. "మా దగ్గర నుంచి ఇప్పటికే ముక్కుపిండి డబ్బులు వసూలు చేశారు. ఇప్పుడు తనిఖీలు చేసినా ప్రయోజనం ఏమిటి? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టే అవుతుంది" అంటూ పలువురు తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండటం బాధాకరమని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, పుస్తకాల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.




# ముద్రగడ పద్మనాభం, జీఎస్ రావులకు నివాళులర్పించిన వైయస్సార్సీపీ శ్రేణులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో మాజీ పీసీసీ అధ్యక్షులు జీఎస్ రావు, మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ, జీఎస్ రావు మరియు ముద్రగడ పద్మనాభం లు తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో తమదైన ముద్ర వేసి, ప్రజా సంక్షేమం కోసం, బహుజన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకులని కొనియాడారు. ముద్రగడ పద్మనాభం రాజకీయ జీవితం సామాజిక చైతన్యానికి, పోరాట పటిమకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన వారిద్దరి ఆశయాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చౌటిపల్లి వీరన్న, ఎంపీపీ పోసిరాజు, కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, మహిళా నాయకులు విజయ లక్ష్మి, మమత, తులసి, వల్లభశెట్టి శ్రీనివాస్, తాళ్లపూడి మండలం కాపు సంఘ అధ్యక్షులు నామా ప్రకాశం, పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, మాజీ ప్రెసిడెంట్ తిగిరిపల్లి వెంకటరావు, కొవ్వూరు నియోజకవర్గం యువజన విభాగం మాజీ అధ్యక్షులు నాని, చాగల్లు మండలం మహిళా విభాగం అధ్యక్షులు కొయ్యలముడి సుబ్బలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.



# రైతు ఏడ్చిన రాజ్యం - ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదు

**కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాలప్రతినిధి నీలగిరివార్త: జూలై 21**

మునగాల:మండలపరిధిలోని నేలమర్రి గ్రామంలో సాగునీటి కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, వ్యవసాయ కూలీల పరిస్థితిని తెలుసుకునేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్, పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, రైతు కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రస్తుత పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్లతో పచ్చగా కళకళలాడాల్సిన వ్యవసాయ భూములు సాగునీటి కొరత కారణంగా బీడు భూములుగా మారే పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరమన్నారు. వ్యవసాయానికి అవసరమైన నీటిపై స్పష్టత లేక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పర్యావరణ, వాతావరణ నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని విమర్శించారు. ఇప్పటి వరకు నారు పోసిన రైతులకు సాగునీరు వస్తుందా లేదా అనే విషయంపై కూడా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం రైతులను మరింత అయోమయంలోకి నెట్టిందన్నారు. భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోవడంతో బోర్లలో నీరు రావడం లేదని, పరిమిత నీటితో ఒకటి లేదా రెండు ఎకరాల్లో మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో రైతులు పెట్టుబడులు పెట్టి కూడా పంట సాగుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. సాగునీటి సమస్యలతో పాటు యూరియా ఎరువుల కొరత రైతులను మరింత ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. యూరియా కోసం రైతులు సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి క్యూల్లో నిలబడాల్సి వస్తోందని, కొన్నిచోట్ల యాప్ ఆధారంగా పంపిణీ జరుగుతుండటంతో సాంకేతిక సమస్యలు, సర్వర్ సమస్యలు, టోకెన్ ఆలస్యం వంటి కారణాలతో రైతులు రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని అన్నారు. వ్యవసాయ సీజన్‌లో ఎరువులు సకాలంలో అందకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని, ప్రభుత్వం వెంటనే యూరియా నిల్వలు పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వ్యవసాయం చేయలేకపోతే వ్యవసాయ కూలీలకు కూడా పని దొరకదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలాది వ్యవసాయ కూలీలు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తోందని విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిర్వహించిన మీడియా సమావేశంలో ఒక జర్నలిస్టు రైతులకు సాగునీటి సమస్యపై ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకులు శ్రీ కేసీఆర్, శ్రీ కేటీఆర్, శ్రీ హరీష్ రావు రక్తం చల్లితే పంటలు పండుతాయి అన్నట్లుగా అవహేళన ధోరణిలో మాట్లాడడం రైతుల



సమస్యలను తేలికగా తీసుకున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న అసలు సమస్యలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేయడం సరికాదన్నారు. రైతులకు నీళ్లు ఎలా అందిస్తారు? ఎరువులు ఎలా అందుబాటులోకి తీసుకొస్తారు? కరువు పరిస్థితులను ఎలా ఎదుర్కొంటారు? అనే అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంటలు బాగా పండితే అది తమ ఘనతగా చెప్పుకునే ప్రభుత్వం, కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రం ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమైందని ప్రశ్నించారు. గత రెండున్నర సంవత్సరాలుగా వ్యవసాయ రంగంపై, రైతులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే శాస్త్రీయంగా పరిస్థితులను అంచనా వేసి సాగునీటి లభ్యతపై రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, కరువు నివారణ చర్యలను అత్యవసరంగా ప్రారంభించాలని, యూరియా ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోగరు రమేష్, మునగాల సొసైటీ చైర్మన్ కందికొండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్ రావు, నేలమర్రి గ్రామసర్పంచ్ రాంపంగు సుందరయ్య, మాధవరం గ్రామసర్పంచ్ ఆరె సురేందర్ రెడ్డి, నర్రావెంకట్ రెడ్డి, ఇంద్రశేఖర్ రెడ్డి,ఎల్.పి రామయ్య, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే ను న్యూఢిల్లీలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**తెలంగాణ మహిళా కాంగ్రెస్ నాయకత్వం**

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే 84వ జన్మదిన సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలోని ఆయన నివాస గృహంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నాయకత్వం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసింది. తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ జాతీయ స్థాయి నాయకురాలు కమలాక్షి నేతృత్వంలో, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ తో కలిసి తెలంగాణ నుండి వచ్చిన మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గే మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ చేస్తున్న పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఇదే కృషి, పట్టుదలను కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం కోసం కష్టపడి పనిచేయాలని" ఖర్గే సూచించారు. మహిళల భాగస్వామ్యం లేనిదే పార్టీ బలోపేతం సాధ్యం కాదని, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ విధానాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇట్లు,
శ్రీమతి శ్రీజ్యోతి భీమ్ భరత్
అధ్యక్షురాలు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్



# ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టండి

**బల్దియా కమిషనర్ టి.వెంకన్న.**

**మాన్ సూన్ బృందాల సహకారం తో పని చేయండి.**

**ప్రధాన రహదారులు పరిశుభ్రత అత్యవసరం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

విస్తృతం గావర్షాలు కురుస్తున్న నేపథ్యం లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. నగర పరిధి లోని లోతట్టు ప్రాంతాలైన తిరుమల బార్ జంక్షన్ ,ఎన్ జీ ఓస్ రోడ్డు, ఎస్ బి హెచ్ కాలనీ,రామకృష్ణ కాలనీ, కాకతీయ కాలనీ,బొంది వాగు, శివ నగర్, మైసయ్య నగర్ ,సాయి గణేష్ నగర్ వడ్డేపల్లి చెరువు ,12 మోరీలు ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణం లో నగరం లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవకుండా ఇంజనీరింగ్ కు చెందిన మాన్ సూన్ టీమ్స్ సహకారం తో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే తొలగించాలని చిన్న చిన్న గల్లీ లోని డ్రైన్ లో నీరు నిలిచి ఉండకుండా



అవసరం మేరకు డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రధాన రోడ్ల పై శానిటేషన్ పక్కా గా జరిగేలా చూడాలని డివైడర్ ల మధ్యలో చెత్త, మొక్కల ఆకులు పేరుకు పోకుండా తొలగించాలని వీటి తో పాటు లింక్ రోడ్ ల శుభ్రత పై దృష్టి సారించాలని స్వీపింగ్ మిషన్ లు మరమ్మత్తులకు గురి కాకుండా చూడడం తో పాటు అట్టి మిషన్ పని తీరు పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటన లో కమిషనర్ వెంట ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి,ఎం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఏలినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల పై హన్మకొండ కలెక్టరేట్లో మంత్రుల సమీక్ష సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై నిర్వహించిన సమగ్ర సమీక్ష సమావేశ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో కలసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.యూరియా ఎరువుల సరఫరాపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.అలాగే మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.




## కొవ్వూరులో రెండవ రోజు కొనసాగిన దస్తావేజు లేఖర్ల నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు, ప్రభుత్వం తీసుకున్న విధానాలకు వ్యతిరేకంగా స్థానిక రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా పలువురు లేఖర్లు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన 396 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, దస్తావేజు లేఖర్ల వృత్తికి పూర్తి భరోసా కల్పించాలని వారు కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ముప్పిడి నాగేశ్వరరావు, వడ్డాది రాజబాబు, మారిశెట్టి సతీష్, కె. బలరాం, సిహెచ్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



## వేములూరులో వైభవంగా శ్రీ జగన్నాథస్వామి రథోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో కృష్ణ చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ బలభద్ర స్వామి, శ్రీ సుభద్రాదేవి దివ్య విగ్రహాలతో శ్రీ జగన్నాథస్వామి రథోత్సవాన్ని మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమైన రథయాత్ర సాయిబాబా ఆలయం మీదుగా శివాలయం వరకు భక్తుల హరినామ సంకీర్తనల మధ్య అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ రథోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని రథాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన 56 రకాల పిండి వంటకాలతో (ఛప్పన్ భోగ్) శ్రీ జగన్నాథ స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించి, విచ్చేసిన భక్తులందరికీ మహా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ రథోత్సవ నిర్వహణ కమిటీ నిర్వాహకులు జుజ్జవరపు బలరాం కృష్ణ, బిక్కిన శ్రీను, బాదరాల ఉమామహేశ్వరరావు, మాచిరాజు నరసింహారావు, ఇనుకొండ శ్రీను, బండి శివతో పాటు వేములూరు గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథోత్సవ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



## కొవ్వూరులో ఇసుక రవాణా నిబంధనలకు తిలోదకాలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు పట్టణ, రూరల్ పరిధిలోని ఇసుక ర్యాంపుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అధిక లోడు రవాణా స్థానికులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 18 నుంచి 25 టన్నుల అనుమతి ఉన్న టిప్పర్ లారీల్లో ఏకంగా 25 నుంచి 40 టన్నుల వరకు ఇసుకను తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వాహన బాడీకి సమాంతరంగా ఇసుకను లోడ్ చేయాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా ఎత్తుగా పోసి రవాణా చేస్తున్నారు. కొన్ని లారీలకు అసలు నెంబర్ ప్లేట్లు కూడా కనిపించకపోవడం గమనార్హం. ఈ రవాణాకు సరైన బిల్లులు ఉంటున్నాయా లేదా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. నిత్యం వందలాది లారీలు ఇలా పరిమితికి మించి అధిక లోడుతో పరుగులు పెడుతుండటంతో, రోడ్లపై ఇసుక రాలిపడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతోంది. రోడ్లు కూడా పాడైపోతున్నాయిఇసుక వాహనాల వేగం కారణంగా తాము భయభ్రాంతులకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దీనిపై బాధితులు ఉన్నతాధికారులకు పీజేఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నాగారం కాంగ్రెస్‌లో ఐక్యతకు నాయకుల నిర్ణయం

**నాగారం నీలగిరి వార్త**

నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా కొనసాగిన అంతర్గత విభేదాలకు నాయకులు ముగింపు పలికారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భొమ్మయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. గతంలో చోటుచేసుకున్న చిన్నచిన్న విభేదాలు, అపార్థాలను పక్కనబెట్టి ఇకపై సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వ్యక్తిగత విభేదాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, కార్యకర్తల సహకారంతో నాగారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుడూరు గౌడ్, మాజీ కౌన్సిలర్ హరిబాబు, సతీష్ గౌడ్, నల్లోల కుమార్, గనపురం కొండల్ రెడ్డి, దాసం నర్సింహారావు, బాలూ యాదవ్, సన్ని యాదవ్, ప్రవీణ్ యాదవ్, కె. రవి, పంగా సంతోష్, బాస రవి, మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, సోం రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఓంప్రకాశ్ గౌడ్, గండి శ్రీధర్ గౌడ్, పొట్ట పరమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈ నెల 23న బిఎల్ఎల సమావేశం

**-కాంగ్రెస్ పార్టీ సర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు**

**తాండూరు, జులై 21 :**



ఈ నెల 23న బిఎల్ఎల సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు నియోజకవర్గంలో ఈ నెల 23 (గురువారం ) నాడు మండలాల వారిగా బిఎల్ఎ (బూత్ లెవెల్ ఏజెంట్) సమావేశం నిర్వహించి, సమీక్షించబడుతుందన్నారు. ఈ సమావేశానికి సర్ పర్యవేక్షకులుగా టీపీసీసీ కోటిం వినయ్ రెడ్డి , జగదీశ్వర్ రావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్ పాల్గొంటారని వివరించారు. గురువారం ఉదయం 09:30 గంటలకు తాండూరు పట్టణం, 11:00 గంటలకు బషీరాబాద్, 12:30 గంటలకు యాలాల్, 02:30 గంటలకు తాండూరు మండలం, 04:00 గంటలకు పెద్దేముల్ మండలం లో పర్యటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు, దీూా బిఎల్ఎ లు, క్లస్టర్ ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు విధిగా పాల్గొనాలని కోరారు.

# నవాబుపేట్ మండలంలో రోడ్ల పరిస్థితి అధోగతి

**చినుకు పడితే రోడ్లు మొత్తం చిత్తడి చిత్తడి**

**ఎడతెరిపిన వర్షాలతో గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయి**

**నీటితో నిండిన గుంతలు ప్రజలకు శాపంగా మారాయి**

**ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు వేసే విధంగా చూడాలి**

**నవాబుపేట్ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు. అంతమొల్ల దయాకర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండల కేంద్రంలో ని ఇటీవల రోజులు గా కురుస్తున్న ఎడతెరిపి వర్షాల ప్రభావంతో గ్రామీణ ప్రాంతాలలోని రహదారులు పూర్తిగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెలిపారు ఆయన మాట్లాడుతూ. నవాబుపేట్ మండలం ఎమ్మెల్యే సొంత మండలం అయిన రోడ్లకు మరమ్మత్తులు లేక చాలా దారుణంగా మారాయని అన్నారు మండలంలోని అనేక గ్రామాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలు వర్షపు నీటితో నిండిపోవడంతో వాటి లోతు అంచనా వేయడం కష్టంగా మారింది దీంతో ద్విచక్ర వాహనాలు కార్లు ఆటో రిక్షాలు బస్సులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగా లకు వెళ్లే ప్రజలు ప్రతిరోజు ఈ దెబ్బతిన్న రహదారులపై ప్రయాణిం చవలసి రావడంతో ప్రమాదాల భయంతో ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని మండలంలోని రోడ్లను త్వరగా రిపేర్ చేసి గుంతలను పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో రోడ్లు పూర్తిగా బురద మయంగా మారడంతో వాహనాలు తరచూ గుంతల్లో ఇరుక్కుపోతున్నాయి అత్యవసర పరిస్థితుల్లో ఆంబులెన్సులు ఇతర అత్యవసర సేవలు వాహనాలు కూడా గ్రామాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి వేళలో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని వారు చెబుతున్నారు ఇప్పటికే పలుచోట్ల ద్విచక్ర వాహనాలు జారి చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత విధుల పరిస్థితి కూడా దారుణంగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ దొంగ హామీలతో పాటు అన్ని జూట మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి పీఠం ఎక్కరని తెలిపారు ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు నవాపేట్ మండలంలో ఒక్క రోడ్డును కూడా బాగు చేసినట్లు లేదని అన్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు రహదారులపైనే నిల్వ ఉండడంతో దీనివల్ల గుంతలు మరింత విస్తరించి రహదారులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి వర్షం తగ్గిన తర్వాత కూడా ఈ గుంతలు అలాగే ఉండిపోవడం ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయాలని మండల ప్రజలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు వర్షపు నీరు నిలువ కాకుండా డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు గుంతలను పూడ్చి రహదారులను ప్రయాణానికి అనువుగా మార్చాలని కోరుతున్నారు వర్షాకాలంలో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మండలంలోని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.













# శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, అవధూత దత్త పీఠంలో పూజా, అన్నప్రసాద వితరణ

**పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి**

**మియాపూర్ నీలగిరి వార్త**

బి హెచ్ ఈ ఎల్ లో మంగళవారం రోజుశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ,అవధూత దత్త పీఠం లో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజలలో, వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, వారాహి అమ్మ వారి, శ్రీ ఆంజనేయ స్వామి వారి పూజా సేవలో పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి దోనేపూడి రమాదేవి, భక్త బృందం. ఈ సందర్భంగా ఆలయం లో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. భక్తుల కోరికలు తీర్చే శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి సేవలో పాల్గొనడం ద్వారా భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందుతాయని తెలిపారు, ఈ సందర్భంగా భక్తులకు స్వామి వారి దర్శనం, అన్న ప్రసాదం వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని, వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ఘనం గా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం ప్రత్యేక పూజా కార్యక్రమంలో దోనేపూడి రమాదేవి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



మంగళ వారం రోజు ఉదయం బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయ అసిస్టెంట్ ఎక్జుక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి పాల్గొని పూజలు నిర్వహించారు. వారితో పాటు మంజుల, పద్మశ్రీ, గాయత్రి, ఉష, ఈశ్వరి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మ వారి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు.

# ఎల్లకొండ గ్రామం నుండి ముబారక్ పూర్ వెళ్లే రహదారి దుస్థితి వర్షానికి బురదమయమైన మార్గం

**గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా వెంటనే మరమ్మతులు చేయాలి**

**25 సంవత్సరాలుగా ఒకే లీడర్ ఇంకా తిరిగిన గ్రామానికి ఏం చేయలేకపోయాను**

**ముబారక్పూర్ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

ఎల్లకొండ నుండి ముబారక్ పూర్ గ్రామం మీదుగా రావులపల్లి నుండి పర్వేద మీదుగా వెళ్లే రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయి రోడంతా బురద మయంగా మారడంతో వాహన దారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఈ మార్గంలో ప్రయాణం ప్రతి రోజు సాహసంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట్ మండల నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న రోడ్లపై ఎలాంటి పరిష్కారం చెప్పలేకపోయారని అదేవిధంగా గ్రామంలో అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకార అందక పోవడంతో తీవ్ర నిరాశతో ఉన్నామని గ్రామంలో సర్పంచిగా నేను ఉప సర్పంచ్ గా గెల్పొంది శాసనసభ్యులతో కలిసి పని చేయాలని వెళ్లిన గాని పట్టించు కోలేకపోవడంతో వేణు తిరగవలసి వచ్చింది అని తెలిపారు అదే విధంగా గ్రామంలో వర్షపు నీరుతో వెళ్లే మార్గాలు పూర్తిగా బుడద మయంగా మారాయని తెలిపారు. మండల నాయకులు నియోజకవర్గ నాయకులు అభివృద్ధికి సహకరించాలని తెలిపారు అదేవిధంగా గ్రామాన్ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కృషితో గ్రామ సర్పంచ్ తో కలిసి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిపరిచే విధంగా కష్టపడి పని చేస్తామని ముబారక్పూర్ గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు దిమా వ్యక్తం చేశారు రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిలిచిపోవడంతో గుంతలలోపు తెలియక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని తెలిపారు. ఈ రహదారి మీదుగా ప్రతిరోజు పాఠశాలలో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగులు రైతులు వ్యాపారు రాకపోకలు సాగిస్తుంటారు బురద కారణంగా వాహనాలు తరుచు జారిపడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అత్యవసర సేవలకు వెళ్లే సైతం ఈ రహదారిపై నెమ్మదిగా ప్రయాణించవలసి వస్తుందని స్థానికులు చెబుతున్నారని అన్నారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత నాయకులకు అధికారులు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు ఎన్నికల సమయంలో గ్రామ అభివృద్ధి మెరుగైన రహదారులు నిర్మిస్తామని హామీలు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఇప్పుడు ఈ సమస్యను పట్టించుకోకపోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు రోడ్డు మొత్తం బురదగా మారిన నాయకులకు కనిపించడం లేదా అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు వర్షాకాలం ముగిసేలోపు రహదారిని మరమతు చేసి గుంతలను పూడ్చాలని నీరు నిలవకుండా తగిన సదుపాయం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు









ప్రమాదాలు జరిగే వరకు వేచి చూడకుండా నాయకులు అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# తల్లిదండ్రుల చరవాణిలో లీప్ యాప్ డౌన్లోడ్ చేయించాలి,

### మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి: ఎంఈవో అబ్దుల్ సత్తార్

**కంభం. జూలై 21 నీలగిరి వార్త** పాఠశాల విద్యార్థులతల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో లీప్యాప్డౌన్లోడ్చేసి లాగిన్అయ్యేలా యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు.ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (మెగా పిటిఎం 3.1)ను ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) అబ్దుల్ సత్తార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం స్థానిక అర్బన్ కాలనీలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి ప్రాథమికతరగతులవిద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ.. చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరీక్షించి అభ్యసన సామర్థ్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు అభ్యసనంపై చూపుతున్న ఆసక్తి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంఈవో, జూలై 24న జరిగే మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు విద్యావ్యవస్థలో జరుగుతున్న మార్పులు, విద్యార్థుల అభ్యసన పురోగతి, పాఠశాల అభివృద్ధికార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు పూర్తిఅవగాహన కల్పించాలని చెప్పారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో లీప్ యాప్ డౌన్‌లోడ్ చేయించి, వారి పేరుతో విజయవంతంగా లాగిన్ అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,సదరు ప్రక్రియలో తల్లికి వందనం నగదు జమవివరాలనుపరిశీలించవచ్చని చెప్పారు. లాగిన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగాపనిచేయాలనిసూచించార ు.పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించిన ఎంఈవో, ఉపాధ్యాయులు విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి విద్యార్థి అభ్యసన





స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన విద్యా సహకారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ, పాఠశాలవాతావరణంపై సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈవో , విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ వంట సిబ్బందిని అభినందించారు. ప్రతి రోజు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలనిసూచించారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని ప్రతి పాఠశాలలో అలంకరణలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రదర్శనలు, తల్లిదండ్రుల భాగస్వామ్య కార్యక్రమాలతో పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## అర్ధవీడు మండల ఎంఈఓ-1 గా నియమితులైన వై.వి రావుకు ఘన సన్మానం

**కంభం. జూలై 21 నీలగిరి వార్త**

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్‌గావిధులునిర్వహిస్తున్న వై. వెంకటేశ్వరరావు, అర్ధవీడు మండల ఎంఈఓ-1 ఎఫ్ ఏ సి గా నియమితులైన సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్,ఉపాధ్యాయ ,ఉపాధ్యాయేతరబృందంవై.వెంకటేశ్వరరావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పదోన్నతి పట్లహర్షంవ్యక్తంచేసినఉపాధ్యాయులు,ఎంఈవోవైవెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఉజ్వల భవిష్యత్తుకై ఆకాంక్షించారు.



## మోక్షగుండం మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

**బేస్తవారిపేట. జులై 21 నీలగిరి వార్త**

మోక్షగుండంమరియుపందిళ్లపల్లి గ్రామాల్లో మండలవ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట వేసిన రైతులు తప్పకుండా ఈ- పంట నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పథకాల లబ్ధి కొరకు పంట నమోదు కొలమానం అని రైతులకి తెలిపారు. కంది, పత్తి,సజ్జ, మిరప ,నువ్వులు, మినుము ,వరి పంటలు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం నందు రైతులు స్వతహాగా గడువులోపు(పత్తి పంటకు 24/07/2026 చివరి తేదీ)నమోదు చేసుకోవాలని పంటలవారిగా ప్రీమియం వివరాలను రైతులకు వివరించారు. ఎల్నినోను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు రైతులు వాణిజ్య పంటలు కాకుండా నీటి ఎద్దడిని తట్టుకునే పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. యూరియా మరియు డిఏపి ఎరువులు పక్కదారి పట్టకుండా, విచక్షణ రహితంగా వాడకుండా ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి బెట్ట పరిస్థితులను అధిగమించడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ గురించి ఏపీ సీఎన్ ఎఫ్ ప్రతినిధి ఎం వెలుగొండయ్య మాట్లాడుతూ విత్తన గుళి కలు,కషాయాల తయారీ మరియు ఉపయోగల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ గణేష్, రైతు సేవ కేంద్రం




# 24 గంటల్లోనే దొంగతనం కేసు ఛేదించిన చందోలు పోలీసులు

### ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో చోరీ.. రూ.2.23 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం

**బాపట్ల, జూలై 21 నీలగిరి వార్త :**

చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రూ.2.23 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను చందోలు ఎస్ఐ కె. మాధవరావు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్లపాలెం గ్రామానికి చెందిన ముచ్చు సుబ్బారావమ్మ ఈ నెల 8న ఇంటికి తాళం వేసి వరి నాట్ల పనుల కోసం నల్గొండకు వెళ్లింది. ఈ నెల 19న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి, ఇంట్లో ఉన్న 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడును అపహరించారు. బాధితురాలు 20న చందోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చంద్రమౌళి సూచనలతో, బాపట్ల రూరల్ సీఐ బి. హరికృష్ణ పర్యవేక్షణలో, ఎస్ఐ కె. మాధవరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది.దర్యాప్తులో భాగంగా మంగళవారం పిట్టలవానిపాలెం ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద బాధితురాలి గ్రామానికే చెందిన పిట్టు వెంకట శివారెడ్డి (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ.2,23,000 విలువైన 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ప్రాథమిక విచారణలో నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది.కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ కె. మాధవరావు, హెడ్ కానిస్టేబుళ్లు వాకా



శ్రీనివాసరావు, డి. సోమయ్య, హోంగార్డు రామకృష్ణలను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కె. మాధవరావు మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.. సైబర్ ఉచ్చులో పడొద్దు: ఎస్ఐ బసవరాజు

**తర్లుపాడు జూలై 21నీలగిరి వార్త**

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎస్ఐ బసవరాజు మంగళవారం సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం ఆడ, మగ సమానం

### పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై కలెక్టర్ రాజబాబు సమీక్ష -- అక్రమ లింగ నిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు

**ఒంగోలు, జూలై 21 నీలగిరి వార్త :**

లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి అక్రమాలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజబాబు హెచ్చరించారు.మంగళవారం ప్రకాశం భవన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ పి. రాజబాబు అధ్యక్షత వహించగా, జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన, ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం--1994 అమలును సమీక్షించినట్లు తెలిపారు. స్కానింగ్ కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడంతో పాటు అవసరమైన చోట డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్న మండలాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్కానింగ్ కేంద్రాల్లో సేవల రేట్ల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడపిల్లల పట్ల వివక్ష, మూఢనమ్మకాలు, సామాజిక అపోహలను రూపుమాపాలని పిలుపునిచ్చారు.జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి జి. దీన



మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని వైద్యశాఖ ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయాలని, భ్రూణహత్యలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్త్రీ, పురుషులు సమాజంలో సమానమేనని, ప్రతి ఆడ శిశువు జననం కుటుంబానికే కాక సమాజానికీ ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఎస్‌డీపీఓ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, లింగ ర్ధారణకు పాల్పడే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు, కొత్త కేంద్రాల అనుమతులు, రెన్యువల్స్, మోడిఫికేషన్లపై వివరించారు. టంగుటూరు మరియు మద్రిపూడి మండలాల్లో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నందున అక్కడ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి బెల్లం నర్సింహారావు, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి కె.ఏ. రాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎస్‌బీఐ రుణ సహకారంతో నూతన ఆటోల పంపిణీ

### రుణమేళా ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్న ఎన్డిఏ ప్రభుత్వం

### - నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట, జులై 21 నీలగిరి వార్త :**



ఈ నెల 17న నరసరావుపేటలో నిర్వహించిన భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ (రుణ వితరణ) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట క్రిస్టియన్‌పాలెంలోని ఐదుగురు లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణ సహకారంతో నూతన సిఎన్జి ఆటోరిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.అనంతరం రుణ సహకారంతో ఆటోలు పొందిన లబ్ధిదారులతో కలిసి క్రిస్టియన్ పాలెం నుంచి పల్నాడు బస్టాండ్ సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జూలై 17న నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించిన క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద రుణమేళాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ఆ కార్యక్రమంలో సుమారు 1.03 లక్షల మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. చిరు, చిన్న వ్యాపారులు, కౌలు రైతులు, వ్యవసాయదారులు, పండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు, చిన్న కిరాణా దుకాణాల యజమానులు తదితరులు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు భద్రత లేదా గ్యారంటీ లేకుండానే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి బదులుగా బ్యాంకులే ప్రజల వద్దకు చేరే విధంగా ఆర్థిక సేవలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు.క్రిస్టియన్‌పాలెంలో మొత్తం 19 ఆటోలకు రుణాలు మంజూరు చేయగా తొలి విడతగా 5 ఆటోలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆటో డ్రైవర్లను యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఎస్‌బీఐ ద్వారా రూ.686 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంస్థ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.1 కోటి మంజూరు చేసి లింగముంట్లలోని ఒక పాఠశాలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# భద్రకాళి రాజగోపుర నిర్మాణానికి భూసార పరీక్షలు ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో మహా పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానానికి నాలుగు వైపులా మాడవీధుల నిర్మాణం జరిపే క్రమంలో అమ్మవారి ఆలయానికి పూర్వ పశ్చిమ, ఉత్తర, దక్షిణ దిశలలో నాలుగు రాజగోపురాలు నిర్మాణం చేయడానికి ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు ప్రభుత్వం అంగీకరించి సదరు నిర్మాణమునకు గత సంవత్సరం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చే శంకుస్థాపన కూడా జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి పశ్చిమం వైపున తూర్పు వైపున దేశంలోనే అత్యంత ఎత్తయిన (9 అంతస్తుల) రాజగోపురం, తూర్పు దిశలో ఏడు అంతస్తుల రాజగోపురాన్ని కాకతీయ శైలిలో నిర్మాణం చేయడానికి ప్లాన్లు ఎస్టిమేట్లు చేయబడ్డాయి. ఈ నిర్మాణానికి నిర్దేశించిన భూమి యొక్క ధృడత్వాన్ని పరిశీలించడానికి సాయిల్ టెస్ట్ చేయడానికి అంజీ జియో సొల్యూషన్స్, హైదరాబాదువారికి ఇట్టి బాధ్యతలు అప్పగిం చుట జరిగినది. వారు ఈ రోజు ఆలయ ప్రాంగణంలో కార్యాచరణ ప్రారంభించారు. ప్రతి 1.5 మీటరు లోతులో మట్టిని సేకరించి సాయిల్ టెస్ట్ జరుపుతారు. సదరు రిపోర్టు ప్రకారం రాజగోపురానికి వేయవలసిన పునాది ప్రమాణాలను నిర్ణయిస్తారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ ఇంజనీరిగింగ్ సెల్ కు చెందిన ఎడ్ల శివశంకర్ సహాయ స్తపతి , ఆలయ పర్యవేక్షకులు కూచన హరినాథ్, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అంజీ జియో సొల్యూషన్స్, హైదరాబాదుకు చెందిన సాంకేతిక నిపుణులు తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను ఈ నెల 24లోగా 100% పూర్తి చేసి

రాష్ట్రంలో పరకాలను తొలి స్థానంలో నిలపాలి.

ప్రతి బూత్‌లో ఓటర్ వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై పరకాల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలతో పరకాల శాసనసభ్యులు రేవురు ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా నల్గొండ ఎమ్మెల్సీ,వరంగల్ పార్లమెంట్ ఎస్ ఐ ఆర్ పొలిటికల్ ఇంచార్జ్ శ్రీ శంకర్ నాయక్ , పార్లమెంట్ అబ్జర్వర్ నాసిర్ , హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి , ఎండి అయుబ్ పాల్గొన్నారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించి,దిషా నిర్దేశం చేశారు.100% శాతం పూర్తయిన బూత్ లెవల్ ఏజెంట్లను అభినందించారు.రాష్ట్రంలో పరకాల నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో 4 స్థానంలో ఉన్నదని,ఇందుకు కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజాస్వామ్య పరిరక్షణకు బిఎల్ ఏల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని, ఈనెల 24వ తేదీ లోగా 100% పూర్తిచేసి పరకాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని వారు పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న పార్టీ నాయకత్వం ఒక టీం గా పని చేస్తున్నదని, ఈ టీం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునాదిగా నిలుస్తుందని అన్నారు.ఓటర్ వెరిఫికేషన్ లో ఎలాంటి అవకతవతలు జరగకుండా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయంలో శాకంబరి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు

## అమ్మవారికి ఉగ్రానిత్య, శివదూతీమాత రూపాల్లో అలంకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ఉగ్రా నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని శివదూతీమాత గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల ఈ రోజు మంగళవారం కావడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సుబ్రహ్మణ్య ఆరాధన జరిపారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి ఏడవ రోజుకు అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఏడవ రోజుకు అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా ఉదయం గం॥ 05-00లకు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి విశేష అభిషేక, అర్చనాదులు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ అర్చకులు, వేదపండితులు ఎం.ఎల్.ఏ గా॥ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారికి శేషవస్త్రములు బహూకరించారు. అనంతరం గం॥ 08-00లకు వరంగల్ పోలీస్ కమీషనర్ శ్వేత రెడ్డి గారు అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం డోర్నకల్ ఎం. ఎల్. ఏ డా॥ జటోత్ రామ చందర్ నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు. పూజానంతం అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రాలు అందజేశారు. ఈ రోజు సుమారు 10 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. ఎం.ఎల్.ఐ గారి పుట్టినరోజు సందర్భంగా దధ్యోదనం మరియు శనగపిండితో ప్రత్యేకంగా చేసిన హల్వాను భక్తులకు వితరణ జరిపారు.









# పాఠశాలల సమీపంలోని దుకాణాలపై ముదిగొండ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 21.**

ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మురళీ ఆదేశాల మేరకు మంగళవారం ముదిగొండ, న్యూ లక్ష్మీపురం ప్రాంతాల్లోని పాఠశాలల సమీపంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలల వద్ద ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులను మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా కాపాడడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పాఠశాలలకు సమీపంలో గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించరాదని దుకాణదారులకు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయవిక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలల సమీపంలో గుట్కా, సిగరెట్లు విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ విక్రయాలపై సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



# GWMC లో ఇద్దరు అధికారుల బదిలీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (GWMC)లో ఇద్దరు అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ తేజావత్ వెంకన్న ఉత్తర్వులు జారీ చేశారు.రావుల ఆనంద్ C-1 సెక్షన్ సూపరింటెండెంట్ బాధ్యతల నుంచి E-సెక్షన్‌కు బదిలీ చేశారు.భాకం సంతోష్ ను E-సెక్షన్ నుంచి C-1 సెక్షన్ సూపరింటెండెంట్‌గా నియమించారు. జి డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయంలో శానిటరీ విభాగానికి చెందిన ఉద్యోగి శృతి ఆత్మహత్యాయత్నం ఘటన అనంతరం వివిధ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో పరిపాలనా పరమైన చర్యల్లో భాగంగానే ఈ బదిలీలు జరిగాయని విశ్వసనీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# వరంగల్‌లో రూ.10 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సీజ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్: నగరంలోని బంగారు ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ నంబర్ లేకుండానే విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తించి పలు ఆభరణాలను సీజ్ చేశారు. వివిధ దుకాణాల్లో రూ.10కోట్ల విలువైన సుమారు 8 కిలోల బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయా దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు.



# వరంగల్‌లో ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన

## ఎంపీ డా. కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అమలు, ఉపాధి కల్పన, వేతనాల చెల్లింపుల స్థితిగతులపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఉపాధి కోరిన కుటుంబాలకు ఎంత మేర పని కల్పించారు సగటున ఎన్ని పనిదినాలు లభించాయి వేతనాల చెల్లింపుల్లో ఏమైనా బకాయిలు ఉన్నాయా అనే అంశాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను ఆమె వివరణ కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేశ్ పాస్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కోరిన అర్హ కుటుంబాల్లో 99.99 శాతం మందికి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 99.97 శాతం మందికి పని కల్పించారు. ఒక్కో కుటుంబానికి సగటున 2024-25లో 41.12 పనిదినాలు, 2025-26లో 27.89 పనిదినాలు లభించాయన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంలో వరంగల్ జిల్లా మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రజల సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావిస్తూ, వారి హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు.వేతనాల చెల్లింపుల విషయంలో కూడా వరంగల్ జిల్లాలో ఎలాంటి పెండింగ్ బకాయిలు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడం సానుకూల పరిణామమని కడియం కావ్య పేర్కొన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా కూలీల ఖాతాల్లోకి నేరుగా వేతనాలు జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందన్నారు. భవిష్యత్తులో ఉపాధి కల్పన రోజులను మరింత పెంచడంతో పాటు మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఆస్తుల సృష్టి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా కోరారు.



# మహిళా సంఘాల ఏర్పాటు పై దృష్టి సాధించాలి

**ఏ ఏం డి యాదగిరి రావు.**

**ఉమ్మడి వరంగల్ జిల్లా మెప్మా అధికారులతో సమావేశం.**

**ఎస్ హెచ్ జీ సంఘాల ఆదాయ వ్యయాల నిర్వహణకు ఉచితం గా పుస్తకాల అందజేత.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మెప్మా అధికారులు నూతన మహిళా సంఘాల (ఎస్ హెచ్ జీ) ఏర్పాటు పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ (ఏఏండి)యాదగిరి రావు అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన మెప్మా అధికారులతో వివిధ అంశాల పై నిర్వహించిన సమావేశం లో ఏ ఏం డి పాల్గొని సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న మహిళా సంఘాలు కాకుండా అదనం గా 30% సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇందుకోసం మెప్మా అధికారులు ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని,రాష్ట్ర వ్యాప్తం గా కేవలం 2 లక్షల 2 వేల ఎస్ హెచ్ జీ గ్రూపు లు మాత్రమే ఉన్నాయని రాష్ట్ర జనాభా తో పోలిస్తే ఈ గ్రూపుల సంఖ్య అత్యల్పమని,ఎస్ హెచ్ జీ సంఘాల ఆదాయ వ్యయాల నిర్వహణకు 33 రకాల పుస్తకాలను అవసరం అని రాష్ట్ర అవతరణకు ముందు 2011 లో ఇట్టి పుస్తకాలను అందజేయడం జరిగిందని, ఇట్టి అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్ళిన నేపథ్యం లో ఎస్ హెచ్ జీ సంఘాలకు ఉచితం గా అందజేయడానికి రూ.30 కోట్లను కేటాయించి వాటిని ఎస్ హెచ్ జీ గ్రూపు లకు ఉచితం గా అందించాలని ఆదేశించారని అట్టి పుస్తకాలను త్వరలోనే అందజేస్తామని, పట్టణ ప్రాంతాల్లోని స్లం ప్రాంతాల్లో నివసిస్తున్న పేద పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో విద్య ను అందించడానికి రాష్ట్ర వ్యాప్తం గా టౌన్ లెవెల్ టాస్క్ ఫోర్స్ (టి ఎల్ టి) బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా ను ఎంపిక చేయడం జరిగిందని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ )లో భాగం గా జిల్లా కలెక్టర్ లు చైర్మెన్ లు గా సంబంధిత నగరాల కమిషనర్ లు వైస్ చైర్మెన్ లు గా మెప్మా అధికారులు, సిబ్బంది తో కమిటీలు





వేయడం జరుగుతుందని అట్టడుగు స్థాయిలో ఉండే పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తం గా ఉంటుందని ఏ ఏం డి తెలిపారు. ఈ సమావేశం లో అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వరావు మెప్మా పిడి రాజేశ్వర్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య డి ఎం సి లు రజిత రాణి, రేణుక, విజయ, రాజేశ్వరి ఇంచార్జి డి ఎం సి హర్షవర్ధన్ ఏ డి ఎం సి లు వహీద, సతీష్ టి ఏం సి లు రమేష్ వెంకట్ రెడ్డి సి ఓ లు సకినాల రమేష్ ప్రవీణ్ శ్రీలత రమాదేవి రజిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జయముఖి ఇంజినీరింగ్ కాలేజీ

**కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు గత రెండు నెలలుగా ప్రాక్టికల్స్, సెమిస్టర్లు నిర్వహించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస ముదిరాజ్ తో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్ లు కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కాలేజీ మేన్ గేట్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఏమీ జరిగింది అని తెలుసుకోగా కాలేజీ నిర్వాహకులు గత రెండు నెలలుగా సెమిస్టర్, ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారని సంవత్సరం కాలం చదువుకొని పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారు అని రెండు నెలలుగా ఎదురు చూస్తున్న ఆ విద్యార్థుల కళ్లలోని ఆవేదన చూస్తే మా మనసులు చలించాయని అన్నారు. విద్యార్థుల నుండి అనేక రూపాల్లో ఫీజుల పేరిట భారీగా వసూలు చేసి దండుకుని సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడం చాలా దుర్మార్గమని కాలేజీ యజమాన్యం వారి అంతర్గత సమస్యలను విద్యార్థులపై చూపించడం వారిని అయోమయానికి గురి చేయడం యాజమాన్యం హేయమైన చర్య అని విమర్శించారు. గత రెండు నెలల నుండి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకపోవడం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ పరీక్షలు సకాలంలో నిర్వహించకుండా కాలేజీకి రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని విద్యార్థులు తెలిపారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నత విద్యాశాఖ అధికారులు జిల్లా





కలెక్టర్ జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే కూడా విద్యార్థుల పరీక్షల పట్ల చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం మరియు విద్యార్థి సంఘాలతో కలిసి 23వ తేదీన విద్యార్థులతో నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల స్థూపం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు గట్ల నర్సింహరాములు బీసీ సంఘం నాయకులు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే దొంగతనం కేసు ఛేదించిన చందోలు పోలీసులు

**ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో చోరీ.. రూ.2.23 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం**

బాపట్ల, జూలై 21 నీలగిరి వార్తా :

చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి రూ. 2.23 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను చందోలు ఎస్ఐ కె. మాధవరావు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పిట్టలవానిపాలెం మండలం రెడ్లపాలెం గ్రామానికి చెందిన ముచ్చు సుబ్బారావమ్మ ఈ నెల 8న ఇంటికి తాళం వేసి వరి నాట్ల పనుల కోసం నల్గొండకు వెళ్లింది. ఈ నెల 19న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి, ఇంట్లో ఉన్న 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు, గోకతాడును అపహరించారు. బాధితురాలు 20న చందోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ చంద్రమౌళి సూచనలతో, బాపట్ల రూరల్ సీఐ బి. హరికృష్ణ పర్యవేక్షణలో, ఎస్ఐ కె. మాధవరావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా మంగళవారం పిట్టలవానిపాలెం ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద బాధితురాలి గ్రామానికే చెందిన పిట్టు వెంకట శివారెడ్డి (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుంచి రూ.2,23,000 విలువైన 2 సవర్ల బంగారు చైన్, 7 తులాల వెండి పట్టీలు,





గోకతాడు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రాథమిక విచారణలో నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడైంది. కేసును వేగంగా ఛేదించిన ఎస్ఐ కె. మాధవరావు, హెడ్ కానిస్టేబుళ్లు వాకా శ్రీనివాసరావు, డి. సోమయ్య, హోంగార్డు రామకృష్ణలను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. మాధవరావు మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## అర్ధవీడు మండల ఎంఈఓ-1 గా నియమితులైన వై.వి రావుకు ఘన సన్మానం

కంభం. జూలై 21 నీలగిరి వార్తా

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్‌గావిధులునిర్వహిస్తున్న వై. వెంకటేశ్వరరావు, అర్ధవీడు మండల ఎంఈఓ-1 ఎఫ్ ఏ సి గా నియమితులైన సందర్భంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతరబృందంవై.వెంకటేశ్వరరావును పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పదోన్నతి పట్ల



## మోక్షగుండం మరియు పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది

బేస్తవారిపేట. జులై 21నీలగిరి వార్తా

మోక్షగుండంమరియుపందిళ్లపల్లి గ్రామాల్లో మండలవ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట వేసిన రైతులు తప్పకుండా ఈ- పంట నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పథకాల లబ్ధి కొరకు పంట నమోదు కొలమానం అని రైతులకి తెలిపారు. కంది, పత్తి,సజ్జ, మిరప ,నువ్వులు, మినుము ,వరి పంటలు వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం నందు రైతులు స్వతహాగా గడువులోపు(పత్తి పంటకు 24/07/2026 చివరి తేదీ)నమోదు చేసుకోవాలని పంటలవారిగా ప్రీమియం వివరాలను రైతులకు వివరించారు. ఎల్నినోను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు రైతులు వాణిజ్య పంటలు కాకుండా నీటి ఎద్దడిని తట్టుకునే పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. యూరియా మరియు డిఏపి ఎరువులు పక్కదారి పట్టకుండా, విచక్షణ రహితంగా వాడకుండా ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి బెట్ట పరిస్థితులను అధిగమించడానికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ గురించి ఏపీ సీఎన్ ఎఫ్ ప్రతినిధి ఎం వెలుగొండయ్య మాట్లాడుతూ విత్తన గుళి కలు,కషాయాల తయారీ మరియు ఉపయోగాల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ గణేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పుట్టా శ్రీ లక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.





## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం.. సైబర్ ఉచ్చులో పడొద్దు: ఎస్ఐ బసవరాజు

తర్లుపాడు జూలై 21 నీలగిరి వార్తా

తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక ఎస్ఐ బసవరాజు మంగళవారం సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలపై జరిగే నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# లబ్ధిదారులకు ఎస్‌బీఐ రుణ సహకారంతో నూతన ఆటోల పంపిణీ

**రుణమేళా ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్న ఎన్డిఏ ప్రభుత్వం**

**- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

నరసరావుపేట, జులై 21 నీలగిరి వార్తా :

ఈ నెల 17న నరసరావుపేటలో నిర్వహించిన భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ (రుణ వితరణ) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట క్రిస్టియన్‌పాలెంలోని ఐదుగురు లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణ సహకారంతో నూతన సిఎన్జి ఆటోరిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.అనంతరం రుణ సహకారంతో ఆటోలు పొందిన లబ్ధిదారులతో కలిసి క్రిస్టియన్ పాలెం నుంచి పల్నాడు బస్టాండ్ సమీపంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జూలై 17న నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించిన క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద రుణమేళాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ఆ కార్యక్రమంలో సుమారు 1.03 లక్షల మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. చిరు, చిన్న వ్యాపారులు, కౌలు రైతులు, వ్యవసాయదారులు, పండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు, చిన్న కిరాణా దుకాణాల యజమానులు తదితరులు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు భద్రత లేదా గ్యారంటీ లేకుండానే వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితికి బదులుగా బ్యాంకులే ప్రజల వద్దకు చేరే విధంగా ఆర్థిక సేవలు విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు.క్రిస్టియన్‌పాలెంలో మొత్తం 19 ఆటోలకు రుణాలు మంజూరు చేయగా తొలి విడతగా 5 ఆటోలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆటో డ్రైవర్లను యజమానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో ఎస్‌బీఐ ద్వారా రూ.686 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే సంస్థ సామాజిక బాధ్యత నిధుల కింద రూ.1 కోటి మంజూరు చేసి లింగంగుంట్లలోని ఒక పాఠశాలను దత్తత తీసుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.



# హోంమంత్రిగా వంగలపూడి అనిత పూర్తిగా విఫలం







**- కూటమి పాలనలో మహిళలకు కరువైన భద్రత**

**- రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు - అంబేద్కర్ రాజ్యంగమే ముద్దు**

**- వైకాపా ఆధ్వర్యంలో మదనపల్లెలో నిరసన**

**మదనపల్లె నీలగిరి వార్త**

గుంటూరులో మహిళను వివస్త్రను చేసి టీడీపీ నాయకులు వేధించిన ఘటనను ఖండిస్తూ మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మదనపల్లె టౌన్ గొల్లపల్లి వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె వైయస్సార్సిపి మహిళ విభాగం మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. మహిళలపై జరుగుతున్న దాష్టికాలకు నిరసనగా కూటమి ప్రభుత్వం,సిఎం చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.భారత రాజ్యాంగాన్ని రచించిన మీకు అవమానం జరిగే విధంగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి పాలకులకు కనువిప్పు కలగాలని అంబేద్కర్ ను కోరుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుతో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కూటమి పాలనలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్,టీటీడీ చైర్మన్ బిఆర్.నాయుడు,సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం,గుంటూరు ఎమ్మెల్యే నాసీర్ అహమ్మద్,మంత్రి సంధ్యారాణి కుమారుడు ,పీఏపైన వచ్చిన ఆరోపణలు ,హిందూపురం ఆసుపత్రిలో మహిళ కార్మికురాలి ఘటన,మచ్చుమర్రి బాలిక,తుని చిన్నారి అదృశ్యం ఇలాంటి ఘటనలు అనేకం ఉన్నాయన్నారు.కావలి ఘటన,ఆముదాలవలస కెజిబివి ఘటన అత్యంత దురదృష్టకరమన్నారు.ఇటీవల బద్వేలు,గుంటూరు జిల్లాల్లో మహిళలపై జరిగిన దాడులు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.మహిళల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరించిన కొంతమంది కూటమి నాయకులను చట్టరీత్యా శిక్షించడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందన్నారు.అనంతరం పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ మహిళలపై నేరాల జాతీయ సగటు 64.6 కాగా,ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 74-75 వరకు నమోదు కావడంతో రాష్ట్రంలో మహిళల భద్రత ఎంత దారుణంగా క్షీణించిందో స్పష్టంగా తెలియజేస్తోం దన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించి, నిందితులపై వేగవంతమైన దర్యాప్తు చేపట్టి,ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బాధిత మహిళలకు తక్షణ న్యాయం,భద్రత,గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల వెనుక అధికార కూటమి నాయకుల ప్రమేయం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని,పైగా బాధితులపైనే కేసులు నమోదు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.మహిళల ఆత్మగౌరవాన్ని,భద్రతను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజలతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుండ్లూరి షమీమ్ అస్లాం,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా,బీరంగి రేవతి,తంబళ్లపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దేవిరెడ్డి పద్మజా రెడ్డి,శారదా రెడ్డి,నాగమణి,మంజుల,వినుతా బాయి,ధనలక్ష్మి,అమ్మాజాన్,మదనపల్లె నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు మేరీ కిషోర్,డిష్ కుమారి,నక్క రమాదేవి,షెహనాజ్,మొబీనా సలీం,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వివిఎస్.రెడ్డి,మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా,లియాఖత్ అలీ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చుక్కా అంజనప్ప,కొండుపల్లి ప్రసాద్ బాబు,బయ్యారెడ్డి,ఎన్.ఇర్ఫాన్,నాగరాజ రెడ్డి,కొత్తపల్లి మహేశ్,ఈశ్వర్ నాయక్,సుధాకర్,వేణుగోపాల్,మాధవ రెడ్డి,యూనస్ ,బొమ్మిశెట్టి మధు,ఎన్.నవాజ్ ,శ్రీనివాసులు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చరణ్,నూర్ మొహియుద్దీన్ ఖాన్,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి,నాసీర్,ముజీబ్,ఆనంద్,షేక్ జబి,సాధిక్,సమద్ మరియు అన్నమయ్య జిల్లాలోని ఓపీలేరు, తంబళ్లపల్లె, రాయచోటి,పుంగనూరు,మదనపల్లె నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మహిళా విభాగం నాయకురాలు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించడం సబబు కాదు

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయన్ ఆగ్రహం**

**మదనపల్లె నీలగిరి వార్త**

: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విజయన్ మాట్లాడుతూ దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు,యువకులు,నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.ఈ ఘటనకు నిరసనగా అన్నమయ్య జిల్లా ఎస్టేట్ గొల్లపల్లి సర్కిల్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేసుతోపాటు జిల్లా నాయకులు,యువకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.




# గొల్లప్రోలులో పురుగుమందుల దుకాణాల తనిఖీ - షోకాజ్ నోటీసులు జారీ.

**కాకినాడ నీలగిరి వార్త**

గొల్లప్రోలు మండలంలోని గొల్లప్రోలు గ్రామంలో ఉన్న శ్రీ హనుమాన్ ట్రేడర్స్‌తో పాటు ఇతర పురుగుమందుల దుకాణాలను పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారులు జోగురాజు మరియు కె.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా దుకాణాల్లో ఉన్న పురుగుమందుల నిల్వలు (స్టాక్) రికార్డులకు అనుగుణంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, అమ్మకాల నమోదులో ఒకే రైతు పేరుపై అధిక పరిమాణంలో స్టాక్ బిల్లులు నమోదు చేసినట్లు గుర్తించి సంబంధిత దుకాణ యజమానులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ అంశంపై పూర్తి వివరాలను సంబంధిత రైతుల వివరాలు, ఆధార్ నంబర్లతో సహా వెంటనే సమర్పించాలని అధికారులు ఆదేశించారు.అదేవిధంగా, నిషేధిత కలుపు మందు పేరాకాట్ (పారాక్వాట్ )ను ఎవరైనా విక్రయించినట్లు గుర్తిస్తే క్రిమిసంహారక చట్టం ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# రెండవ రోజు కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

**- ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి**

**- మదనపల్లె సబ్ రిజిష్ట్రార్ కార్యాలయంలో స్తంభించిన సేవలు**

**మదనపల్లె నీలగిరి వార్త :**

రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రెండవ రోజు మదనపల్లెలో దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెన్ డౌన్ నిరసన కొనసాగించారు.దీంతో మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సేవలు స్తంభించాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్,స్టాంపుల శాఖ ప్రైవేటీకరణ,రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం నాయకులతోపాటు పలువురు మాట్లాడుతూ జీవో నెంబర్ 396ను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.అలాగే ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని కోరారు.శతాబ్ద కాలానికిపైగా దస్తావేజు లేఖరులు,స్టాంపు వెండర్లుకు ఉపాధితో డిటిపి ఆపరేటర్లు సహాయకుల యొక్క జీవనోపాధికి గండికొట్టే ప్రభుత్వ నిర్ణయంపైన అభ్యంతరం తెలిపారు.ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటం సహేతుకం కాదని దీనివల్ల ప్రజల్లో భద్రత కొరవడుతుందని పేర్కొన్నారు.ఈ నిర్ణయం వలన ప్రభుత్వానికి ఎంత మాత్రం ప్రయోజనం కలుగకపోగా,రిజిస్ట్రేషన్ మరియు అనుబంధ విభాగాల ద్వారా ఉపాధి పొందుతున్న కుటుంబాలు




వీధినపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని ప్రభుత్వం పునః సమీక్ష చేయాలని కోరారు.ప్రభుత్వ నిర్ణయంపై ఈనెల 31వ తేదీ వరకు పెన్ డౌన్ కొనసాగుతుందని,అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రంగు గుణశేఖర్,ప్రధాన కార్యదర్శి కెంగేరి నంద,జాయింట్ సెక్రెటరీ రెడ్డెప్ప యాదవ్,సభ్యులు సాయి శేఖర్ రెడ్డి,శివ ప్రసాద్,మచ్చా నారాయణ,నూర్,సాయిరాం,మునీంద్ర,దేవి,సుగుణ,డాక్యుమెంట్ రైటర్ పసుపులేటి రమేష్,సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డీకొని జర్నలిస్టు దంపతులకు తీవ్రగాయాలు

**మదనపల్లె నీలగిరి వార్త :**

ట్రాక్టర్ ఢీకొని జర్నలిస్టు దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది.పోలీసుల కథనం మేరకు మదనపల్లికు చెందిన జర్నలిస్టు యుగంధర్ (చిన్న) ద్విచక్ర వాహనంలో తన భార్యను ఓ ఇంజనీరింగ్ కళాశాల నుండి మదనపల్లికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలోనే బైపాస్ రోడ్డులో ట్రాక్టర్ ఢీకొట్టి రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు.విషయం తెలుసుకున్న మిట్స్ వర్సిటీ సిబ్బంది మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.మదనపల్లె జిల్లా ఆసుపత్రి వద్దకి పెద్దఎత్తున పాత్రికేయ సోదరులు తరలివచ్చారు.



# హోంమంత్రి అనిత,మహిళా లోకానికి అంబటి క్షమాపణ చెప్పాలి






**- మాదిగ జాతిని కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఇన్ఛార్జి వై.రవీంద్ర మాదిగ హెచ్చరిక**

**- మదనపల్లెలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం**

**మదనపల్లె నీలగిరి వార్త**

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకి వైయస్సార్సిపి అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అన్నమయ్య జిల్లా కో-ఇన్చార్జి రవీంద్ర మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి దుమ్ముచిన్న మాదిగలు డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అన్నమయ్య జిల్లా కో-ఇన్చార్జి వై.రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని అనిబిసెంట్ కూడలి నందు ఎంఆర్పిఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక మహిళా మంత్రిని నీకు సిగ్గు,శరం ఉంటే రాజీనామా చేయాలని,ఈ పదవిని పట్టుకొని ఊగులాడుతున్నావని అత్యంత హీనంగా,నీచమైన భావన వచ్చే విధంగా అంబటి రాంబాబు అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు మాదిగ జాతికి,యావత్ మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల మీద అధికార పార్టీని నిలదీసే హక్కు ఉంటుందని,కానీ ఒక మహిళా మంత్రిపై అహంకార పూరితంగా, అవమానకర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమన్నారు.ఈ విషయంపై వెంటనే వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకునే విధంగా,అలాగే బహిరంగ క్షమాపణ చెప్పించే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డి స్పందించకపోతే మాదిగ ప్రజలు,యావత్తూ మహిళా సమాజ ఆగ్రహానికి వైయస్సార్సీపి గురికాక తప్పదన్నారు.ఈ సమావేశంలో పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్,కో-ఇంచార్జ్ ముదివేటి శ్రీనివాసులు,మదనపల్లి ఎమ్మెస్పి టౌన్ ఇంచార్జ్ యర్రంవారిపల్లి రాజ,రామకృష్ణ,రఘు,రమణ,సత్తి,బాబు,తంబళ్లపల్లె నియోజకవర్గం కో-ఇన్చార్జి జి.వెంకటప్ప,ఎమ్మార్పీఎస్ కలకడ మండల అధ్యక్షులు హరినాథ్,వాల్మీకిపురం మండల అధ్యక్షులు గంతా బాలకృష్ణ,ఎంఎస్పి పీలేరు మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం,సీనియర్ నాయకులు మురళి,పెద్దమండ్యం మండల అధ్యక్షులు వి.రాజేంద్ర,అధికార ప్రతినిధి సురేంద్ర,మాజీ మండల అధ్యక్షులు ఏ.రమణ,సదాశివ,శ్రీనివాసులు,నవీన్,గణేంద్ర,సురేంద్ర మణికంఠ,తంబళ్లపల్లె మండల ఇన్చార్జి వేట మల్లికార్జున,గోపిదిన్నె మల్లి,రమణప్ప,పీటీఎం మండల అధ్యక్షులు మబ్బు రామచంద్ర,కురబలకోట మండలం కో-ఇన్చార్జి దేగాని కుమార్,తెట్టు శశి కుమార్,రామసముద్రం మండలం ఎంఎస్పి ఇన్చార్జి కొండప్ప,ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివా సులు,వెంకటేష్, నిమ్మనపల్లి శేఖర్,పుం గనూరు మండలం షోబుల్ల చిట్టి,జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వరుణ్ సాయికి ట్రిబుల్ ఐటీలో సీటు

**పీలేరు నీలగిరి వార్త :**



అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని కోటపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి మలకుంట వరుణ్ సాయి ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ర్గుక్ట్ ) -- ట్రిబుల్ ఐటీ, ఇడుపులపాయలో ప్రవేశానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.వరుణ్ సాయి స్వస్థలం జాండ్ల గ్రామం. ఆయన తండ్రి ఎం. వాసు మాజీ సైనిక ఉద్యోగి. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వరుణ్ సాయి తన ప్రతిభతో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో సీటు సాధించడం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా వరుణ్ సాయి తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమారుడు కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అతని విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వరుణ్ సాయి సాధించిన ఈ విజయం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు

# వేములవాడ రాజన్న ఆలయంలో నూతనంగా నియమితులైన 21 మంది ఉద్యోగులకు విధుల నిర్వహణపై అవగాహన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసి నియమించిన 21 మంది నూతన ఉద్యోగులకు మంగళవారం ఆలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి నూతనంగా నియమితులైన ఉద్యోగులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలు, విధి నిర్వహణలో పాటించాల్సిన క్రమశిక్షణ, ఆలయ సేవా విధానాలపై సమగ్రంగా వివరించారు. ఆలయంలో భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఉద్యోగులు ఆలయ పవిత్రతను కాపాడుతూ, శాఖ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని ఆమె తెలిపారు. సమయపాలన పాటించడం, కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించడం, భక్తులతో సౌమ్యంగా వ్యవహరించడం, సేవాభావంతో పనిచేయడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే ఆలయానికి సంబంధించిన గోప్యతా అంశాలను పరిరక్షించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడం, కార్యాలయ మరియు ఆలయ క్రమశిక్షణను పాటించడం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకుండా ఉండటం వంటి అంశాలను వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు ప్రభుత్వ సేవా నియమావళిని అనుసరిస్తూ నిజాయితీ, పారదర్శకత, అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఈవో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నవీన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వంశీ మోహన్ శర్మ, ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు నమిలికొండ ఉమేష్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన ఉద్యోగులు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సేవలో భాగస్వాములై భక్తులకు ఉత్తమ సేవలు అందించి, ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు ఆకాంక్షించారు.






# మేము 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న మా భూమి కబ్జా యత్నం

## బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురి పై బాధితుల ఫిర్యాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత 40 సంవత్సరాలుగా మా యొక్క భూమిలో పంట పండించుకొని బ్రతుకుతూ ఉంటే కామారెడ్డికి చెందిన మామిండ్ల లింగం, జొన్నల నర్సింలు, జొన్నల రాజశేఖర్ ఈ భూమి మాది అని మమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తూ చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 1వార్డు ఇల్చిపూర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 76/1/1లో 23 గుంటల భూమి ఉందని ఇల్చిపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ప్యాట్ల రమేష్, సాయిలు మాట్లాడుతూ సర్వేనెంబర్ 76/1/1లో 23 గుంటల భూమి మా నాన్న ప్యాట్ల లింగం కి కామారెడ్డికి చెందిన మోతే సునీల తండ్రి గంగ గౌడ్ వద్ద 1984 సంవత్సరంలో మా నాన్నకి పదిమంది సమక్షంలో బాండ్ పేపర్ రాసిచ్చాడని , అప్పటినుండి ఇప్పటివరకు అదే సర్వే నెంబర్లో మేము పంట పండించుకోని జీవిస్తున్నామని, కావాలని మామిండ్ల లింగం , జొన్నల నర్సింలు, జొన్నల రాజశేఖర్, ప్యాట్ల శంకర్ మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని , గత 40 సంవత్సరాలుగా పంట పండించుకోని బ్రతుకుతున్నామని ఇట్టి విషయం పైన జిల్లా కలెక్టర్ కి , జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని, దయచేసి అధికారులు, పోలీసులు మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నామన్నారు.





# కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకుని, మాజీ కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు మల్లికార్జున ఖర్గే కి కలగాలని ఆకాంక్షించారు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజాసేవలో వారు చిరకాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో ఘనంగా ప్రారంభమైన అఖిల భారత వేద స్మార్త పరీక్షా మహోత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు మరియు వేద--స్మార్త పరీక్షా మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వేద--స్మార్త పరీక్షా మహోత్సవాల ప్రారంభానికి సంకేతంగా వేదపంతులతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై 21 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ఈ మహోత్సవాల్లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చెన్నై, కేరళ తదితర ప్రాంతాల నుంచి సుమారు 170 మందికి పైగా వేద విద్యార్థులు, వేద పండితులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పాల్గొంటున్నారు.
ఈ సందర్భంగా నిర్వహిస్తున్న వేద--స్మార్త పరీక్షల్లో పాల్గొంటున్న వేద శాఖలు ఇవి:
ఋగ్వేదం
కృష్ణ యజుర్వేదం
శుక్ల యజుర్వేదం (కాణ్వశాఖ, మాధ్యందిన శాఖ)
కృష్ణ యజుర్వేదం మైత్రాయణి శాఖ
సామవేదం (కౌథుమ శాఖ, రాణాయణి శాఖ)
సామవేదం – జైమినీయ శాఖ
అధర్వవేదం (శౌనక శాఖ, పైప్పలాద శాఖ)
స్మార్తం (ఆశ్వలాయన, ఆపస్తంబ సూత్రాలు)
ప్రారంభ సభలో ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేదాలు మన సనాతన ధర్మానికి మూలస్తంభాలని అన్నారు. వేదాలను పరిరక్షించడం అంటే ధర్మాన్ని పరిరక్షించినట్లేనని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర విధానాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర దేశాల ప్రజలు సైతం మన సంస్కృతిని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. వేద విద్యను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేద--స్మార్త పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధితో పాటు ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. వేద విశ్వవిద్యాలయం ఏర్పాటు, సంస్కృత విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించినట్లు వెల్లడించారు. అలాగే ఈ నెల 30, 31 తేదీలు మరియు ఆగస్టు 1వ తేదీన నిర్వహించనున్న వరుణ యాగం ద్వారా సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, లోక శాంతి, లోక కళ్యాణం చేకూరాలని స్వామివారిని ప్రార్థించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, వేద పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయ శర్మ, డీఈఓ నవీన్ కుమార్, ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద విద్యార్థులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# హలో బీసీ..చలో బెంగళూరు..జాతీయ మహాసభల వాల్ పోస్టర్ విడుదల

**గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తాం.**

**నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు.**

**సాప శివరాములు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో నాయకులు వాల్ పోస్టర్ విడుదల చేసి మాట్లాడుతూ
కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిసిలను ఏకం
చేస్తాం అని,గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించిందికే ఆగస్టు 7న బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నాం అని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేని మహిళా బిల్లు,డి లిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్నాం.
వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాల్సిందే.
బీసీ లెక్కలు తీసి బీసీల వాటా తేల్చకపోతే జెన్ జీ
ఉద్యమం ఇక్కడ కూడా మొదలైతది అన్నారు.
జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ లో నాయకుల హెచ్చరిక.
దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల హక్కుల సాధన కోసం కోట్లాదిమంది బీసీలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామనీ అన్నారు. దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరించడానికి ఆగస్టు ఏడో తేదీన ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మాసభలను ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగపూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్ సర్, గోవా లో నిర్వహించి ఈసారి బెంగుళూరులో నిర్వహిస్తున్నామన్నారు, బెంగళూరులో నిర్వహించే ఈ సభకు దేశం నలుమూలల నుండి వేలాదిమంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనణ చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, చట్టసభలలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ లపై జాతీయ సమావేశంలో చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా రేపటినుండి జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం డిలీమిటేషన్ మరియు మహిళా బిల్లును పార్లమెంట్ లో ఆమోదించుకోవాలని చూస్తుందని, బీసీల రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును పెట్టిన, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ వలన బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదని, కేవలం అగ్రకులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లును తీసుకొస్తున్నారన్నారు. మహిళా బిల్లు డీలిమిటేషన్ మాటున మరొకసారి అగ్రకులాల భార్యలకు, కుమార్తెలకు, కుటుంబ సభ్యులకు చట్టసభలో ప్రవేశం దొరుకుతుందే తప్ప,బీసీలకు ఒరిగేది ఏమీ లేదన్నారు,బీసీ ఆకాంక్షలను గౌరవించకపోతే జెన్ జీ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమం దేశవ్యాప్తంగా మొదలు పెడతామని
హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పున్న అఖిల్,అభిషేక్, అశోక్,సుమన్,గణేష్, రవి,రాజు,ప్రణవ్, రాజేందర్,అఖిల్, ప్రశాంత్, నరేష్,లక్ష్మణ్,రాజు, నిఖిల్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు భరోసా ఆర్సెటి శిక్షణ

## నాబార్డ్ డిడిఎం ప్రవీణ్ కుమార్, ఎల్డీఎం చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అర్సెటి ఆధ్వర్యంలో మగ్గం వర్క్ రెండవ బ్యాచ్ ఘనంగా ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ ఎల్డిఎం చంద్రశేఖర్ హాజరయ్యారు. నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్సెటి సంస్థ నిరుద్యోగుల పాలిట వరమని అన్నారు. ఎల్డియం చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్సేటి శిక్షణ పలుకుల్లో శిక్షణనిస్తూ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్, డిఎస్టి సత్య సూర్యమని, అధ్యాపకులు సూర్యతేజ, జీవన్ నాయక్, సంస్థ ప్రతినిధులు సార్తిక, శ్రీకాంత్, శిక్షణార్థులు పాల్గొన్నారు.




# ముందు హామీలు అమలు చేయండి.. తర్వాత విమర్శలు చేయండి: కౌశిక హరి..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 21**

రామగుండం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలు చేయడం సరైంది కాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి, ఆ తర్వాతే ఇతర పార్టీలపై విమర్శలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన కౌశిక హరి, రామగుండం నియోజకవర్గంలో తాగునీటి కొరత, సాగునీటి సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాల లేమి వంటి అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని అన్నారు. ప్రజల సమస్యలను విస్మరించి రాజకీయ విమర్శలకే పరిమితం కావడం బాధ్యతాయుత పాలన కాదని విమర్శించారు. అలాగే రామగుండంలో బూడిద దందా ఆరోపణలు, ఇళ్ల కూల్చివేతల ఘటనలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పక్కనబెట్టి రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడటం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, పెన్షన్ల పెంపు, మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. ముందుగా వాటిని పూర్తిగా అమలు చేసి, అనంతరం ఇతర రాజకీయ పార్టీలపై విమర్శలు చేయాలని సూచించారు. ప్రజలకు మాటలు కాదు, చేతల్లో కనిపించే అభివృద్ధి కావాలని, రామగుండం నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కౌశిక హరి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే నిజమైన రాజకీయమని ఆయన స్పష్టం చేశారు.



# బావుసాయిపేట బస్టాండ్ పరిధిలోని వర్షపు నీరు నిల్వ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ బస్టాండ్ ఆవరణలో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయినా డ్రైనేజీ సౌకర్యం కల్పించకపోవడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిల్వ ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గ్రామసభలోనూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.





# అక్రిడిటేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలి.. కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారీ వర్షాన్నీ లెక్కచేయని జర్నలిస్టుల గర్జన..
అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై ప్రభుత్వానికి అల్టిమేటం..
రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని కోరుతూ అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-H143) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో కలెక్టరేట్" కార్యక్రమం విజయవంతమైంది జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ.. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు, అధికారిక గుర్తింపు వంటి పలు ప్రయోజనాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.
ఆరు నెలల వ్యవధిలో బస్సు పాస్‌ను పలుమార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన పరిస్థితి జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సి రావడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి సంఘటనా స్థలానికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు "జై తెలంగాణ... జై జై తెలంగాణ", "జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు", "వుయ్ వాంట్ జస్టిస్", "అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మారుమోగింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# వనమహోత్సవంలో భాగంగా ఈత మొక్కలు నాటిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంగళవారం వనమహోత్సవంలో భాగంగా ఈతమొక్కలు నాటిన ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ -- కామారెడ్డి వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఈతమొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే, రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని, ఈత మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ జీవనోపాధికి కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎస్ అరుణ్ చంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ కుమార్, శ్రీనివాసరావు, ఏ పి ఓ అన్నపూర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీ జాన్, ఫరీద్, కానిస్టేబుళ్లు భూరీ, శ్రీ రాజు, దినేష్, శరత్, పవన్, బాబు పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ శ్రీ లక్ష్మీ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు ధర్మగోని కిషన్ గౌడ్, ట్రెజరర్ రాజేందర్ గౌడ్, సంఘ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, రాజా గౌడ్, అంజా గౌడ్, శ్యామ గౌడ్, ప్రశాంత్ గౌడ్, సర్పా గౌడ్ తదితరులు పాల్గొని ఈత మొక్కలను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కామారెడ్డి కలెక్టరేట్ లో జాతీయ రహదారుల భద్రత, సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో జాతీయ రహదారుల భద్రత, సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సమీక్ష సమావేశం భారత సుప్రీంకోర్టు Suo Motu W.P.(C) చీ.9/2025 (In Re: Phalodi Accident) కేసులో జారీ చేసిన ఆదేశాల అమలు, జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా చర్యలు, వివిధ శాఖల సమన్వయంపై మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్‌హెచ్ఏఐ డీజీఎం ఆర్. శాలిని, ఆర్ & బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినోద్, జిల్లా రవాణా అధికారి టి. సంతోష్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్‌స్పాట్ల గుర్తింపు మరియు సత్వర పరిష్కారం, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, క్రాష్ బ్యారియర్లు, స్ట్రీట్ లైటింగ్, రోడ్డు భద్రతా మౌలిక వసతుల అభివృద్ధి, అత్యవసర వైద్య స్పందన వ్యవస్థ బలోపేతం, రహదారి ఇంజనీరింగ్ లోపాల సవరణ, వివిధ శాఖల మధ్య సమన్వయంతో సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై విస్తృతంగా చర్చించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, జాతీయ రహదారులపై భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాలను సమయానికి పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టిన చర్యలను వివరించి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా స్థాయి అనుసరణ నివేదికను సిద్ధం చేయాలని నిర్ణయించారు.



# జిల్లా కోర్టు ప్రాంగణంలో ఎస్ ఐ ఆర్ కోసం తాత్కాలిక కామన్ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాన జిల్లా న్యాయమూర్తి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజలకు SIR కార్యక్రమానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను సులభంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించేందుకు, జిల్లా న్యాయ సేవా సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కామన్ సర్వీస్ కేంద్రం తేదీ: 21-07-2026 శ్రీమతి పి. ముక్తిర, ప్రధాన జిల్లా న్యాయమూర్తి & చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా సంస్థ, కామారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, SIR కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులను ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ద్వారా, అలాగే పత్రికా కథనాల ద్వారా వచ్చినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కోర్టు ప్రాంగణంలోనే తాత్కాలిక ఎక్స్టెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించి, జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా జిల్లా కలెక్టర్ ని అభ్యర్థించగా, వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినందుకు జిల్లా పరిపాలనకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అడ్వకేట్ క్లర్కులు, కక్షిదారులు మరియు సాధారణ ప్రజలు SIR దరఖాస్తులను సులభంగా నమోదు చేసుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. రాజేష్ చంద్ర జిల్లా పోలీసు సూపరింటెండెంట్, విక్టర్ అదనపు జిల్లా కలెక్టర్, శ్రీమతి టి. నాగరాణి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా సంస్థ, డా. సూర సుమలత, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష, బి. నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్యామ్ గోపాల్ రావు, ప్రభుత్వ న్యాయవాది (GP), శ్రీమతి హిమబిందు, మండల రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.అలాగే కోర్టు ప్రధాన పరిపాలనాధికారి రాంచందర్, సూపరింటెండెంట్ భుజంగరావు, వెంకట్ రెడ్డి, శ్రీ చంద్రసేన్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ విజయ్ కుమార్, న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు అధికారులు, కక్షిదారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం "ఇందిరా భవన్" లో మంగళవారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా అధ్యక్షతన చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన "ఛలో సంసద్" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహా బేగ్ మొహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్జహా బేగ్ మొహమ్మద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని, చట్టసభలలో వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే నిజమైన రాజకీయ సాధికారత సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుంటాయని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి తరలివచ్చిన మహిళా నాయకత్వం ఈ పోరాటంలో మరింత క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ జిల్లా, పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పంద్రాగస్ట్ పోటీలో సూర్య, నయనతార



తమిళ సినీ పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు జరగనుంది. గతంలో 'గజిని', 'ఆధవన్', 'మాస్సు ఎంగిర మసిలామణి' వంటి చిత్రాల్లో కలిసి నటించిన స్టార్ హీరో సూర్య, లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పుడు ఒకరికి ఒకరు బాక్సాఫీస్ ప్రత్యర్థులుగా మారబోతున్నారు.సూర్య హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ / సన్స్' మరియు నయనతార ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'హాయ్ ' చిత్రాలు రెండూ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో స్వాతంత్య దినోత్సవ సెలవులను లక్ష్యంగా చేసుకుని ఈ రెండు సినిమాలు నేరుగా పోటీ పడనున్నాయి. మొదట 'విశ్వనాథ్ / సన్స్' చిత్రాన్ని ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అనంతరం నయనతార నటించిన 'హాయ్' మూవీ మేకర్స్ కూడా అదే తేదీని రిలీజ్ డేట్‌గా ప్రకటించడంతో బాక్సాఫీస్ రేసు మరింత ఆసక్తికరంగా మారింది. 'హాయ్' చిత్రానికి లోకేష్ కనగరాజ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన విష్ణు ఏడవన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కవిన్ హీరోగా నటిస్తుండగా, కె. భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు, వీటీవీ గణెళిష్, సత్యన్, అమృత శ్రీనివాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరోవైపు 'విశ్వనాథ్ / సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన హృద్యమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఒకవైపు ఫ్యామిలీ డ్రామాతో సూర్య, మరోవైపు రొమాంటిక్ కామెడీతో నయనతార ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ పోటీ ఎలా ఉండబోతుందనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది. స్వాతంత్య దినోత్సవ వీకెండ్‌లో తమిళ సినీ పరిశ్రమలో ఈ క్లాష్ హాట్ టాపిక్‌గా మారింది.



# ఎన్టీఆర్,త్రివిక్రమ్ గాడ్ ఆఫ్ వార్

## హీరోయిన్‌గా కియారాపై చర్చ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. నటుడు సిద్దార్థ్ మల్హోత్రాను వివాహం చేసుకున్న తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నారు. మరోవైపు ఎన్టీఆర్ ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాతే త్రివిక్రమ్ దర్శకత్వంలోని 'గాడ్ ఆఫ్ వార్' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని సమాచారం.



# టాక్సిస్ నుంచి మనసాగదే.. పాట విడుదల

యశ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక్' గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 26న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'మనసాగదే.. ' అంటూ సాగే పాటను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. తనిష్ బాగ్చి, అర్లాన్ నిజామి, ఫహీమ్ అబ్దుల్లా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. సిద్దార్థ్ బస్రూర్ ఆలపించారు. యశ్‌తో (జజీబర) పాటు, నయనతార, కియారా అడ్వాణీ, హ్యుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్‌లు ఈ మూవీలో నటిస్తున్నారు ఓ సరికొత్త యాక్షన్ డ్రామాగా గీతూ మోహన్ దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు అర్థమవుతోంది.



# రామ్‌చరణ్‌తో సుకుమార్ మూవీ

## హీరోయిన్‌గా రష్మిక అంటూ ప్రచారం



క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది.

# 'ఓకూ' పేరుతో న్యూట్రిషన్ కంపెనీని ప్రారంభించిన సాక్షి అగర్వాల్

నాణ్యమైన పోషకాహార ఉత్పత్తులను అందించడమే లక్ష్యమని వెల్లడి తన కంపెనీకి తానే బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటం గర్వంగా ఉందన్న సాక్షి దక్షిణాది సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్, ఇప్పుడు వ్యాపార రంగంలోకీ శ్రద్ధ తీసుకున్నట్లు వెల్లడించారు.ప్రజల నమలా న్యూట్రిషన్ బ్రాండ్లకు సినీ ప్రముఖులకు తానే స్వయంగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో లతో ఎంత శైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు.

